ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

## దోచుకున్న బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలి?



**వైరా సభలో నిలదీసిన డిప్యూటీ సీఎం భట్టి**

వైరా, ఫిబ్రవరి 8 ప్రతిపక్ష బీఆర్ఎ?స్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నల

➤ 2వ పేజిలో..

MONDAY 09TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 309 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 09 పిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 309 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## 11న జీహెచ్ఎంసీ విభజన..?

- మంగళవారంతో ముగుస్తున్న పాలకమండలి గడువు
- ఆ తర్వాత ఏ క్షణమైనా విభజనపై ఉత్తర్వులు!
- జీహెచ్ఎంసీ, జీసీఎంసీ, జీఎంఎంసీలుగా ఏర్పాటు

హైదరాబాద్ ఫిబ్రవరి 8 సమీప మునిసిపాలిటీల విలీనంతో దేశంలోనే అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్‌గా అవతరించిన గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను ఒకటిగానే ఉంచుతారా? మూడు ముక్కలు చేస్తారా? అన్నది ఒకటిరెండు రోజుల్లో తేలనుంది. 2,053 చరదపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న జీహెచ్ఎంసీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా విభజించిన విషయం తెలిసిందే. దీనిని పరిపాలనా సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లుగా విభజించనున్నట్లు కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మ్యాపింగ్ పూర్తయ్యిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇందుకనుగుణంగానే సైబరాబాద్ పరిధిలోని మూడు జోన్లకు సృజన, మల్కాజిగిరి వైపు మూడు జోన్లకు వినయ్‌కృష్ణారెడ్డిని ప్రత్యేక అదనపు కమిషనర్లుగా నియమించారని

➤ మిగతా 2వ పేజిలో..

# బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి

- బీఆర్ఎస్‌ను ఇకనుంచి ఇలాగే పిలుస్తాం.. ఫోన్లు ట్యాప్ చేసి.. వ్యాపారులను బెదిరించారు
- ఆ పార్టీ ఖాతాలోకి 1500 కోట్లు ఎలా?.. జిల్లాల రద్దు.. కొత్త జిల్లాలు ఏర్పాటు ఉండవు
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్ట్ చేసేవరకు కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావే
- సోనియా, రాహుల్‌ను వేధిస్తున్న మోదీ, ఈడీ.. ఆ ముగ్గుర్ని ఎందుకు విచారించడం లేదు?
- కేసీఆర్, మోదీని చూసి ఓటేసి మోసపోవద్దు.. సింగరేణి బోర్డుపై బీఆర్ఎస్‌ది దుష్ప్రచారం
- కార్మికులకు నష్టం కలిగించే పనులు చేయం.. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు
- కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు.. భూపాలపల్లి సభలో సీఎం రేవంత్‌రెడ్డి



- సీఎంతో మంత్రులు భట్టి, పొంగులేటి భేటీ.. మునిసిపల్ ఎన్నికల ప్రచార వ్యూహంపై చర్చ

వరంగల్, ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ చేసేవన్నీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీని ఇక నుంచి బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి అని పిలుస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారుల నుంచి మొదలుకొని అందరి ఫోన్లనూ ట్యాప్ చేశారని, అందులోని సమాచారం ఆధారంగా బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ట్యాపింగ్ రికార్డుల్లో వ్యాపారుల మాటలు విని.. వారిని బెదిరించి భూములను రాయించుకున్నారని, తక్కువ ధరకు కొట్టేశారని తెలిపారు. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

➤ మిగతా 2వ పేజిలో..

# సర్వర్ రూం దగ్ధమైంది

- పోలీసుల ఎఫ్ఐఆర్‌లో నమోదు.. వేల కేసుల సమాచారమంతా అందులోనే
- సైబర్ నేరాల కేసుల్లోనూ ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలదే కీలకపాత్ర
- ప్రమాదంపై అధికారులదో మాట..ఎఫ్ఐఆర్‌లో మరో లెక్క
- కుట్ర కోణమా? షార్ట్ సర్క్యూటా?
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి8 తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలో జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించి నాంపల్లి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలను ప్రస్తావించడం సంచలనం సృష్టిస్తోంది. ఎఫ్ఎ?సఎల్‌లో పనిచేస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు శనివారం రాత్రి క్రైం నంబర్ 48 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎఫ్ఎ?సఎల్‌లో జరిగిన నష్టానికి సంబంధించిన కీలకమైన విషయాలను అందులో ప్రస్తావించారు. కీలకమైన

➤ మిగతా 2వ పేజిలో..




## మార్చి 31 నాటికి.. నక్సల్స్ రహిత దేశంగా భారత్

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- రాయ్‌పూర్‌లో అధికారులతో సమీక్ష

న్యూఢిల్లీ, రాయ్‌పూర్, ఫిబ్రవరి 8: రానున్న మార్చి 31కల్లా భారత్ నక్సల్స్ రహిత దేశంగా మారబోతోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటిం చారు. మరికొద్ది వారాల్లో గడువు ముగియ నుండడంతో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లపై ఛత్తీసగఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతా బలగాలను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం,

లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ, సీఆర్‌పీఎఫ్, బీఎ?సఎఫ్,



ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్, ఛత్తీసగఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా విధ్వంసకర కమ్యూనిస్టు సిద్ధాంతం దేశానికి ఇక ఎంతమాత్రం అవసరం లేదని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలైట్లు తమ ఆయుధాలను వీడాలని కోరారు. నవా రాయ్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన ఒక కాంక్లేవ్‌లో మాట్లాడుతూ ఈమేరకు పేర్కొన్నారు. కమ్యూనిస్టుల పాలన ఉన్నచోట అభివృద్ధి ఉండదన్నారు. ప్రజాస్వామ్యంలో ఆ సిద్ధాంతానికి కాలం చెల్లిందని, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లలో వారి పాలన ముగిసిందన్నారు. కేరళలో ఉన్నా అక్కడా తిరువనంతపురం నుంచి మార్పు మొదలైందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం: కేటీఆర్



నర్సంపేట/వర్ధన్నపేట ఫిబ్రవరి 8 రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగట?స్రది భస్మాసుర హస్తమని ధ్వజమెత్తారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వికారాబాద్ జిల్లా తాండూరులో మునిసిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, హనుమకొండ జిల్లా బాలసముద్రంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగట?స్రకు ఈ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. యూరియా కోసం, రైతుబంధు డబ్బుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. గల్లీలో మాటలు మాట్లాడుతూ ఢిల్లీకి మూటలు మోయడమే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణలో రెండేళ్లుగా అవినీతి, అరాచక పరిపాలన కొనసాగుతోందని, ఓ నేరగాడు ముఖ్యమంత్రి అయితే పర్యవసానాలు ఎలా ఉంటాయనడానికి ఉదాహరణ తాజాగా ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం సంభవించడమేనని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఘటనపై కేంద్రం వెంటనే స్పందించి విశ్రాంత జడ్జి, ఫోరెన్సిక్ నిపుణులతో కమిటీని నియమించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

### 45 లక్షల కోట్ల దిగుమతులు..

## పెద్ద విషయమేం కాదు!

- ఐదేళ్లలో కేవలం వైమానిక రంగం కోసమే రూ.9 లక్షల కోట్లు అవసరం
- ఐదేళ్లలో భారత మొత్తం దిగుమతులు రూ. 181 లక్షల కోట్లకు చేరుతాయి
- ప్రస్తుతం విడుదల చేసినది రెండు పేజీల ఫ్రేమ్‌వర్క్ మాత్రమే
- చేర్చాల్సినవి చాలా ఉన్నాయి: గోయల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: అమెరికా నుంచి ఐదేళ్లలో రూ.45 లక్షలకోట్ల దిగుమతులు పెద్ద విషయమేమీ కాదని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. 2,717 లక్షల కోట్ల (30 ట్రిలియన్ డాలర్ల) ఆర్థిక వ్యవస్థగా ఎదిగే లక్ష్యంతో ముందుకెళ్తున్న మన దేశానికి ఆ స్థాయి దిగుమతులు సాధారణమేనని పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా అమెరికా



నుంచి అత్యంత భారీగా దిగుమతులు చేసుకునేందుకు భారత్ అంగీకరించడంపై ఆయన పీటీఐ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "వచ్చే ఐదేళ్లలో కేవలం వైమానిక రంగం కోసమే రూ.9 లక్షల కోట్లు (100 బిలియన్ డాలర్లు) అవసరం. ఇక చమురు, సహజవాయువు, ఎల్పీజీ ఉత్పత్తుల దిగుమతులు అంతకన్నా చాలా ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం భారత్ వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న రూ.27 లక్షల కోట్ల (300 బిలియన్ డాలర్ల) ఉత్పత్తులను అమెరికా నుంచే దిగుమతి

➤ మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్, ఎంఐఎం 100కోట్ల డీల్

- కరీంనగర్‌లో బీజేపీని ఓడించేందుకు కుట్ర
- ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపు తథ్యం
- మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో బండి



హైదరాబాద్/ భగత్‌నగర్/ హుస్నాబాద్, ఫిబ్రవరి 8 : కరీంనగర్ కార్పొరేషన్‌లో మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రూ.100 కోట్ల డీల్ కుదుర్చుకున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఇక్కడ బీజేపీ గెలుపు తథ్యమని తెలిసి, ఆ పార్టీలు తెరవెనుక కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్, చొప్పదండి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లలో ఆదివారం నిర్వహించిన సభల్లో ఆయన పాల్గొన్నారు. కరీంనగర్

➤ మిగతా 2వ పేజిలో..

## బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి

➢ మొదటి పేజీ తరువాయి

స్వయంగా ఈ విషయం చెప్పారన్నారు. బీఆర్ఎస్ అకౌంట్‌లోని రూ.1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలు ఊరికే పోవని, పాపాల ఊబిలో బీఆర్ఎస్ కూరుకుపోతుందని ధ్వజమెత్తారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన 'ప్రజాపాలన– ప్రగతి బాట' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్, బీజేపీ వేరు కాదని, ఒకే నాణానికి బొమ్మ, బొరుసు లాంటివని అన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలను రద్దు చేస్తామంటూ కొందరు తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం అపోహలు సృష్టిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ జిల్లానూ రద్దు చేయబోమని, కొత్త జిల్లాల ఏర్పాటు కూడా ఉండదని స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లాతో సహా ఏ ఒక్క జిల్లా ఎక్కడికీ పోదన్నారు. ఎప్పుడైనా జిల్లాల పునర్విభజనపై నిర్ణయం తీసుకోవాలనుకుంటే బహిరంగంగా ప్రజలకు చెప్పి, శాసనసభలో చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తరువాతే ఆలోచన చేస్తామని ప్రకటించారు.

### నేను అందరివాడిని..

తనను ఏ సామాజికవర్గం వారు ఆ సామాజికవర్గం బిడ్డగా చూసుకోవడం సంతోషంగా ఉందని, తాను అందరివాడినని సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా, కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని, కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. "అరెస్ట్ చేయడానికి నేనేమైనా సీఎంనా? అని కిషన్‌రెడ్డి అంటున్నారు. అయితే.. రూ.వేల కోట్ల ఆస్తులను దానం చేసిన మోతీలాల్ నెహ్రూ, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల వారసత్వం నుంచి వచ్చిన సోనియా, రాహుల్‌గాంధీలను నకిలీ కేసులతో సీబీఐ, ఈడీ.. ఢిల్లీ గల్లీలో తిప్పి ఇబ్బందులకు గురిచేయడం లేదా? గాంధీ కుటుంబానికి మానసిక క్షోభ కలిగించిన వారికి ఉసురు తగులుతుంది. గాంధీ కుటుంబపై ఈడీ, సీబీఐ ఉపయోగిస్తున్నప్పుడు.. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఎవరు అడ్డుపడుతున్నారు? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేసేవరకు కిషన్‌రెడ్డిని కల్వకుంట్ల కిషన్‌రావు అనే పిలుస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల పాలనలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎందుకు కట్టించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి మాత్రం టీవీలు, పేపర్లు, రూ.వేల కోట్ల వ్యాపారాలు వచ్చాయని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే రూ.22,500 కోట్లతో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏప్రిల్‌లో రెండో విడత ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మూడు, నాలుగు వేల కోట్లు ఖర్చయినా.. వెనుకాడకుండా బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరం తదితర పుణ్యక్షేత్రాల్నింటినీ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

### కేసీఆర్, మోదీని చూసి మోసపోవద్దు..

మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్, మోదీ బొమ్మలను చూసి ఓట్లేసి మోసపోవద్దని రేవంత్‌రెడ్డి అన్నారు. కాలనీల్లో డ్రైనేజీ వద్దకు మోదీ వస్తారా? ఫాంహచ?సలో ఉండే కేసీఆర్ వస్తారా? అని ప్రశ్నించారు. సమస్యను పట్టించుకునే స్థానిక ఎమ్మెల్యేను, తెలంగాణ సీఎంను చూసి ఓట్లేయాలని కోరారు. కేసీఆర్ పదేళ్లు సీఎంగా ఉండి భూపాలపల్లికి బైపాస్ రోడ్డు తీసుకురాలేదని, ప్రధాని మోదీ ఏనాడూ భూపాలపల్లికి రాలేదని గుర్తు చేశారు. మునిసిపల్ శాఖ తన వద్దే ఉందని, రాష్ట్రంలో కాంగ్రెస్ మునిసిపల్ చైర్మన్లు, మేయర్లు లేకపోయినా.. రెండేళ్లలో రాష్ట్రంలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు రూ.17,442 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. సింగరేణి కార్మికుల వల్లనే ప్రజా ప్రభుత్వం కొనసాగుతోందని చెప్పారు. సింగరేణి కార్మికుల విషయంలో, మెడికల్ బోర్డు విషయంలో కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ విషం చిమ్ముతున్నారని సీఎం ఆరోపించారు. ఇలాంటి వారిని మోకాళ్లపై కూర్చోబెడుతామన్నారు. సింగరేణి కార్మికులకు నష్టం చేసే ఏ పనీ తమ ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. 217 మంది డిస్మిస్ కార్మికులు ఉన్నారని, వారికి న్యాయం చేయడంపై ఆలోచిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివ?సరెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, ఎంఐఎం 100 కోట్ల డీల్

సభలో బండి మాట్లాడుతూ.. ఇండియా పేరుతో బీజేపీ, పాకిస్థాన్ పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కరీంనగర్‌లో కబడ్డీ ఆట మొదలుపెట్టాయని అన్నారు. ఇక్కడ బీజేపీ 50 సీట్లు గెలవటం ఖాయమని తెలిసి.. కాంగ్రెస్, ఎంఐఎం మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏ గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. 'బండి సంజయ్ నన్నే ఎక్కువ ఇష్టపడతారని ఒవైసీ మాట్లాడుతున్నాడు. అరే ఒవైసీ... నీకు తెలుసా? బీజేపీ నేతలకు కుటుంబం కంటే దేశం, ధర్మమే ముఖ్యం.. దుష్ట శిక్షణ కోసం కొన్నిసార్లు ఇంటిని కూడా మర్చిపోతం. రామాయణంలో రాముడికి ఎప్పుడూ రావణుడే గుర్తొచ్చాడు కదా.. మహాభారతంలో పాండవులకు కౌరవులే గుర్తొచ్చారు కదా..! ఈ బండి సంజయ్‌కి కూడా ఒవైసీనే గుర్తుకొస్తున్నాడు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏ గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదు' అని హెచ్చరించారు. మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కరీంనగర్‌కు రక్షణ కవచంగా ఉంటానని హామీ ఇచ్చారు. జెండాలను పక్కన పెట్టి బీజేపీని గెలిపించాలని కోరారు.

## నావల్లే కేసీఆర్‌కు బీపీ, షుగర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తనవల్లే బీపీ, షుగర్ వచ్చాయని బండి సంజయ్ తెలిపారు. తాను బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నిత్యం ప్రజల కోసం పోరాటాలు చేస్తూ..కేసీఆర్‌కు నిద్ర పట్టనీయలేదని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఉన్నదంతా దోచుకొని ఫాంహౌజ్‌లో పడుకున్నారని, అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఖజానాలో ఒక్క పైసా లేదంటూ ఒక్క హామీని కూడా అమలుచేయటం లేదని ధ్వజమెత్తారు. ఈ సభల్లో బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ, సినీ నటి నవనీత్ కౌర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీజేపీ ఇన్‌చార్జి సంగప్ప, కూరపాటి విజయ్, ఖమ్మం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## 11న జీహెచ్ఎంసీ విభజన..?

➢ మొదటి పేజీ తరువాయి

అంటున్నారు. జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలక మండలి గడువు మంగళవారం (10వ తేదీ)తో ముగుస్తుంది. పాలకమండలి ఉన్న సమయంలో విభజిస్తే సాంకేతిక, చట్టపరమైన ఇబ్బందులు వచ్చే అవకాశముంది. అందుకే 10వ తేదీ తర్వాత విభజనపై అధికారికంగా నిర్ణయం తీసుకోవాలని సర్కారు నిర్ణయించినట్టు సమాచారం.

### భారీ కార్పొరేషన్.. భారీ జనాభా

తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని 7 కార్పొరేషన్లు, 20 మునిసిపాలిటీలను విలీనం చేస్తూ గత ఏడాది డిసెంబరు 3న ప్రభుత్వం మెగా జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులోని దాదాపు 1.34 కోట్ల జనాభాకు మెరుగైన పౌర సేవలందించేందుకు కార్పొరేషన్‌ను విభజించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా మొత్తం ఏరియాను పునర్వ్యవస్థీకరించారు. ఈ క్రమంలో వార్డులు, సర్కిళ్లు, జోన్ల సరిహద్దులు మారాయి. 150 డివిజన్లు ఉన్న పూర్వ జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 248 డివిజన్లు ఏర్పాటుకాగా.. జనసాంద్రత తక్కువగా ఉన్న విలీన మునిసిపాలిటీలను 52 డివిజన్లుగా విభజించారు. కోర్ ఏరియాతోపాటు పాతబస్తీ, శంషాబాద్ వైపు ప్రాంతాలున్న ఆరు జోన్లతో ఏర్పాటు చేసే కార్పొరేషన్‌కు జీహెచ్ఎంసీ పేరే ఉంటుందని చెబుతున్నారు. ఇక్కడ జనాభా 68 లక్షల వరకు ఉంటుందని అంచనా. పశ్చిమం వైపు మూడు జోన్లతో సైబరాబాద్, తూర్పు వైపు మూడు జోన్లతో మల్కాజిగిరి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని ప్రచారం జరుగుతోంది. సైబరాబాద్‌లో సుమారు 35 లక్షలు, మల్కాజిగిరిలో 31 లక్షల జనాభా ఉండే అవకాశముందని అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే చారిత్రక నేపథ్యమున్న సికింద్రాబాద్ పేరు ఓ కార్పొరేషన్‌కు పెట్టాలన్న డిమాండ్లు తెరపైకి వచ్చాయి. దీనిపై సర్కారు ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ అన్ని అంశాలపై 11వ తేదీన స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. పాలకమండలి గడువు ముగిసే 10వ తేదీన కూడా కార్పొరేషన్ విభజనకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడే అవకాశం లేకపోలేదని ఓ అధికారి చెప్పారు.

### పదేళ్ల తర్వాత ప్రత్యేకాధికారి..

ఈ నెల 11వ తేదీ నుంచి జీహెచ్ఎంసీలో ప్రత్యేకాధికారుల పాలన రాబోతోంది. దాదాపు పదేళ్ల తర్వాత ప్రత్యేకాధికారుల పాలన రానుంది. 2009 నుంచి 2014 మార్చి వరకు పాలకమండలి ఉండగా.. ఆ తర్వాత నుంచి 2016 ఫిబ్రవరి 11వ తేదీన కొత్త పాలకమండలి కొలువుదీరే వరకు జీహెచ్ఎంసీలో ప్రత్యేకాధికారి పాలన సాగింది. గత పదేళ్లలో ఒక్క రోజు కూడా ప్రత్యేకాధికారి లేరు. ఇప్పుడు మూడు కార్పొరేషన్లుగా విభజించిన పక్షంలో జీహెచ్ఎంసీ ప్రత్యేకాధికారిగా కర్ణన్, సైబరాబాద్ కార్పొరేషన్‌లో సృజన, మల్కాజిగిరిలో వినయ్‌కృష్ణారెడ్డి ప్రత్యేక అధికారులుగా ఉంటారని సమాచారం. బుధవారం నుంచి తదుపరి ఎన్నికలు జరిగే వరకు స్పెషలాఫీసర్ల పాలన ఉంటుంది. మునిసిపల్ ఎన్నికల ఫలితాలను బట్టి జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### 45 లక్షల కోట్ల దిగుమతులు..

## పెద్ద విషయమేం కాదు!

➢ మొదటి పేజీ తరువాయి

చేసుకోవచ్చు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి మనం దిగుమతులు చేసుకుంటున్నాం. వచ్చే ఐదేళ్లలో మన దిగుమతులు రూ. 181 లక్షల కోట్ల (2 ట్రిలియన్ డాలర్ల)కు పెరుగుతాయి. భారత్‌లో భారీగా డిమాండ్ ఉండటం ఖాయమని, అందుకు తగినట్టుగా మీరు ఉండాలని అమెరికా వాణిజ్య అధికారులకు నేను స్పష్టంగా చెప్పాను కూడా. ఇప్పటికే అమెరికా నుంచి భారత్‌కు రూ.4.5 లక్షల కోట్ల (50 బిలియన్ల) మేర దిగుమతులు జరుగుతున్నాయి. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతోంది. అందుకు అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక యంత్రాల నుంచి డేటా సెంటర్లు, వైమానిక రంగ అవసరాల దాకా భారీ స్థాయిలో అవసరం. ఉక్కు పరిశ్రమలకు కోకింగ్ కోల్ (అత్యధిక నాణ్యత ఉన్న రాతిబొగ్గు) కావాలి. పెరుగుతున్న దేశీయ వినియోగానికి తగినట్టుగా చమురు ఉత్పత్తులు అవసరం. వాటన్నింటికీ అమెరికా సరఫరా చేయగలదు" అని గోయల్ పేర్కొన్నారు. నిజానికి ఇవన్నీ యూపీఏ అధికారంలో ఉన్నప్పటి నుంచీ దిగుమతి అవుతున్నవేనని, ఇప్పుడు కొత్తగా ఏమీ లేదని తెలిపారు. ఇక అమెరికా సుంకాలు 18శాతానికి తగ్గడం మంచి పరిణామమని అభివర్ణించారు. అమెరికాలో మన సరుకులకు పోటీ ఇచ్చే చైనాపై 35శాతం, ఇతర దేశాలపై 19్న, ఆపైన సుంకాలు ఉన్నాయని.. అంటే మన ఉత్పత్తులు తక్కువ ధరకే అందుబాటులో ఉండి డిమాండ్ పెరుగుతుందని, మన ఎగుమతులు పెరుగుతాయని చెప్పారు.

## ఒప్పందంలో చేర్చాల్సినవి చాలా ఉన్నాయి

ప్రస్తుత అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందం సంయుక్త ప్రకటన కేవలం రెండు పేజీల ఫ్రేమ్‌వర్క్ మాత్రమేనని.. ఇందులో చేర్చాల్సినవి ఇంకా చాలా ఉంటాయని పీయూష్ గోయల్ చెప్పారు. భారత్‌లో వ్యవసాయ, పాడి రంగాల ప్రయోజనాలు దెబ్బతినకుండా వాణిజ్య ఒప్పందంలో రక్షణలు కోరినట్టే.. అమెరికా కూడా మన ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడకుండా రక్షణలు కోరుతుందని తెలిపారు. చర్చల్లో ఇది సాధారణమేనని, ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. అంతేతప్ప ఈ సంయుక్త ప్రకటనలో ఫలానా అంశాలపై రక్షణలు లేవంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.

### అమెరికాతో వాణిజ్య ఒప్పందం 'సంపూర్ణ లొంగుబాటు'

### 12న నిరసనలకు రైతుసంఘాల పిలుపు

అమెరికాతో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని 'సంపూర్ణ లొంగుబాటు'గా రైతు సంఘాలు అభివర్ణించాయి. ఇది కునారిల్లుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు కలిగిస్తుందే తప్ప భారత్‌కు కాదని అభిప్రాయపడ్డాయి. ఇందుకు నిరసనగా ఈ నెల 12న ఆందోళన చేయనున్నట్టు తెలిపాయి. ఈ విషయాన్ని సంయుక్త కిసాన్ మోర్చా(ఎ?సకేఎం) సహా పలు రైతు సంఘాల నాయకులు శనివారం ప్రకటించారు. ఈ ఒప్పందం కారణంగా భారత వ్యవసాయ రంగాన్ని అమెరికా బహుళజాతి సంస్థల చేతుల్లో పెట్టినట్టయిందని విమర్శించారు. ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ రాజీనామా చేయాలని డిమాండు చేశారు. ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకుడు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ప్రభావం వ్యవసాయం, పాడి రంగాలపై అధికంగా ఉంటుందని చెప్పారు. ఎర్ర జొన్నలు, సోయా చెక్క, సోయా నూనెలపై దిగుమతి సుంకాలను తగ్గించడాన్ని తప్పుపట్టారు.

## సర్వర్ రూం దగ్ధమైంది

➢ మొదటి పేజీ తరువాయి

సర్వర్‌రూం ధ్వంసమైందని ఫిర్యాదులో స్పష్టం గా పేర్కొనడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎఫ్ఐఆర్‌లోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎఫ్ఎ?సఎల్‌లో పనిచేస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి ఆఫీసుకు వచ్చే దారిలో ఉండగా నాలుగో తరగతి ఉద్యోగి సాయికృష్ణ ఫోన్ చేసి కంప్యూటర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ని ప్రాపర్టీ రూంలో దట్టమైన పొగలు వస్తున్నాయని చెప్పారు. దీంతో సీఐ అప్రమత్తమై ఫైర్ సర్వీసుకు సమాచారం ఇచ్చి, మంటలను అదుపు చేయడానికి అక్కడున్న అగ్నిమాపక సాధనాలతో ప్రయత్నించాలని సాయికృష్ణకు సూచించారు. ఉదయం 10:30 గంటలకు వివిధ ఫైర్ స్టేషన్ల నుంచి ఐదు ఫైరింజన్లతో అగ్నిమాపకశాఖ అధికారులు వచ్చి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. అప్పటికే మంటలు మొదటి అంతస్తులోకి పూర్తిగా వ్యాపించాయి. రెండో అంతస్తులో కీలకమైన కెమికల్ లేబొరేటరీ ఉండటంతో దానికి మంటలంటుకుంటే ప్రమాద తీవ్రత భారీగా ఉంటుందనే ఆందోళనల మధ్య మొత్తం భవనానికి మంటలు వ్యాపించకుండా చూసుకుంటూ మధ్యాహ్నం ఒకటిన్నరకు మంటలను అదుపు చేయగలిగారు. ఆ తర్వాత ఎఫ్ఎ?సఎల్ జా యింట్ డైరెక్టర్ రవికుమార్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ రావు, ఇన్‌చార్జి సైంటిఫిక్ ఆఫీసర్ అంజనా ఇతర సిబ్బందితో కలిసి మొదటి అంతస్తులోకి వెళ్లి ఏమేం కాలిపోయాయో అన్న వివరాలను పరిశీలించారు. కంప్యూటర్ ఫోరెన్సిక్ లేబొరేటరీలోని కీలకమైన ప్రాపర్టీరూం, కేస్ వెరిఫికేషన్ చాంబర్, అనాలిసిస్ చాంబర్, సర్వర్‌రూంలు ధ్వంసమైనట్లు గుర్తించారు.

హెచ్ఆర్‌డీ హాలు అందులోని ఫర్నిచర్, కొన్ని పరికరాలు, కంప్యూటర్లు దగ్ధమయ్యాయి.సర్వర్‌రూం అగ్నిప్రమాదంలో దగ్ధమైనట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొనడంతో ఇందులోని కీలక సమాచా రం బ్యాక్అ?పపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని కేటీఆర్ సైతం విలేకరుల సమావేశంలో ప్రస్తావించడం గమనార్హం. ఇదిలా ఉండగా ఎఫ్ఎ?సఎల్ ఘటనపై ఎఫ్ఎ?సఎల్ డైరెక్టర్ శిఖాగోయల్ జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ఆడిటింగ్ నిర్వహిస్తున్నామని చెబుతూ రెండు కేసులపైనే ఫోకస్ చేస్తూ మాట్లాడారు. దీంతో, వేలాది ఇతర కేసులకు సంబంధించిన సమాచారం కోసం ఈ కేసులతో ముడి పడి ఉన్న వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. కంప్యూటర్ ఫోరెన్సిక్ లేబొరేటరీకి తెలంగాణలోని వివిధ పోలీసు స్టేషన్లు, సైబర్ క్రైం నేరాలకు సంబంధించిన కేసులు, న్యాయస్థానాలు నుంచి పంపించిన మెటీరియల్ అబ్జెక్ట్స్ వస్తుంటాయి. కీలకమైన సర్వర్‌రూం తగలబడటం వెనుక కుట్ర కోణం ఉందా? షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్నిప్రమాదం జరిగిం దా? మంటలను ఎందుకు అదుపుచేయలేకపో యారు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### ప్రమాదం వెనుక రాజకీయ కుట్ర: సుభాష్

ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం వెనుక రాజకీయ కుట్ర ఉందని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీం కోర్టులో కీలకదశకు చేరుకున్న దశలో ఈ ప్రమాదం జరగడం అనుమానాలకు తావిస్తోందని ఆయన మీడియాతో అన్నారు.

## దోచుకున్న బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలి?

➢ మొదటి పేజీ తరువాయి

వర్షం కురిపించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నందుకు వారికి ఓటేయాలా.. ప్రజలందరినీ తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినందుకు ఓటేయాలా? అని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో ఒక్కరికి ఇల్లు గానీ, ఇళ్ల స్థలం గానీ ఇవ్వలేదని బీఆర్ఎ?సపై భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక బీఆర్ఎస్ పాలన చాలునని, వారి పరిపాలన ముగిసిపోయిందన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతీ పైసా పోగుచేసి, పేదలకు పంచుతామని అన్నారు. పేదల ఆత్మగౌరవం కోసం ఎన్ని నిధులైనా ఖర్చుచేస్తామని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు.

## ప్రతి లడ్డూ కౌంటర్‌లో యూపీఐ పేమెంట్!

- క్యూఆర్ కోడ్ ఏర్పాటు యోచనలో టీటీడీ
- ప్రయోగాత్మకంగా తొలుత కొన్ని కౌంటర్లలోనే?
- ఫలితాన్ని బట్టి తర్వాత అన్ని కౌంటర్లలో ఏర్పాటు



తిరుమల, ఫిబ్రవరి 8 శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు సులభంగా లడ్డూలు పొందేలా టీటీడీ ఆలోచనలు చేస్తోంది. లడ్డూ విక్రయ కేంద్రంలోని ప్రతి కౌంటర్ వద్ద యూపీఐ పేమెంట్‌కు అవకాశం కల్పించనుంది. ఏటా లడ్డూల విక్రయాలు భారీగా పెరుగుతున్నాయి. కౌంటర్ వద్ద భక్తులు నగదు చెల్లించి లడ్డూలు పొందుతున్నారు. శ్రీవారి ఆల యం వెనుకభాగంలోని లడ్డూ విక్రయ కేంద్రంలో గతేడాది కియోస్క్ యంత్రాలను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల యూపీఐ పేమెంట్లు చేసే వారి సంఖ్య పెరిగిన క్రమంలో ఈ నూతన యంత్రాలను అందుబాటులో ఉంచింది. కావాల్సిన లడ్డూల సంఖ్య ఎంపిక చేసి యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే వచ్చే రశీదు ఆధారంగా కౌంటర్‌లో లడ్డూలు పొందవచ్చు. అయితే, ఈ యంత్రాల వద్ద ఇటీవల రద్దీ అధికం కావడం, యంత్రాల్లో సాంకేతిక ఇబ్బందులు, మళ్లీ లడ్డూల కోసం కౌంటర్ క్యూలైన్లలో నిలబడడం తదితర కారణాల నేపథ్యంలో కౌంటర్ల వద్దే పేమెంట్ క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. తద్వారా అదనంగా కియోస్క్ యంత్రాల ముందు నిలబడే అవసరం ఉండదని, నేరుగా కౌంటర్‌లోనే లడ్డూలు పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ సర్వీసును ఇచ్చేందుకు ఓ బ్యాంక్ కూడా ముందుకు వచ్చినట్టు సమాచారం. తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని కౌంటర్లలో ఈ విధానాన్ని అమలుచేసి వచ్చే ఫలితాలను బట్టి అన్ని కౌంటర్ల వద్ద ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులు ఆలోచిస్తున్నారు.

# కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సిపిఐతోనే సాధ్యం .

- అభివృద్ధిని చూసి ఓటేయ్యండి.
- ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తాం.
- ప్రలోభాలతో సిపిఐని ప్రజల నుండి దూరం చేయలేరు.
- కార్పోరేషన్ తొలిపీఠం సిపిఐ దే
- కూనంనేని.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 8 / అక్షరం న్యూస్ –**

: సిపిఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం కమ్యూనిస్టులతోనే చేకూరుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం 26, 50, 54 డివిజన్లలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని తో పాటు అభ్యర్థులకు మహిళలు హారతులు పట్టి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కూనంనేని మాట్లాడుతూ తనను రెండు సార్లు ఎంఎల్ఎ గా ఆశీర్వదించారని, పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులను తెచ్చి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రతీ గడపకు
సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. కమ్యూనిస్టులతో సమగ్రాభివృద్ధి సాధ్యమని, సిపిఐ అభ్యర్థుల గెలుపు ద్వారా కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగురవేద్దామన్నారు. నిత్యం ప్రజలతో ఉండే వారికే ప్రజా సమస్యల పై పట్టు ఉంటుందని, వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తారని, ఓట్లు అడిగేందుకు ఎన్నికల సమయంలో కొందరు వస్తుంటారని, వారు మాయమాటలు చెప్పి ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్ల కోసం వచ్చే వారు ఎన్నికలు పూర్తయిన తర్వాత మళ్లీ కనిపించరని, సమస్యల కోసం విన్నవించుకుందామన్నా కనీసం ముఖం కూడా చూపించరన్నారు. పదువులున్నా లేకున్నా ప్రజలతో నిత్యం ఉండేది ఎర్రజెండానే అని, ఆ ఎర్రజెండాను కార్పోరేషన్ పై ఎగురవేయడం ద్వారా ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజల నుండి ఎర్రజెండాను ఎవ్వరూ దూరం చేయలేరని తెలిపారు. కార్పోరేషన్ కావడం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఉద్యోగులకు జీతాలు పెరుగుతాయని, పరిశ్రమలు రావడంతో ఆర్థిక శక్తి మెరుగు పడుతుందని, ఇది ఈ ప్రాంతానికి వరమని చెప్పారు. ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవానికి మధ్య జరగుతున్నాయని, ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కార్పోరేషన్ పై ఎగిరేది ఎర్రజెండానే అన్నారు. ఈ కార్యక్రమాల్లో అభ్యర్థులు దాసరి శ్రీనివాస్, ఎర్ర లింగేశ్వర్, పల్లపోతు భాగ్యలక్ష్మీ, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీను, గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

**డాక్టర్ కాపా కుటుంబం అంటే ప్రజలకు ఒక నమ్మకం...**
**ఇందిరమ్మ పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి..**
**ఎమ్మెల్యే కృషితో మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా..**
**డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**









**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**

డాక్టర్ కాపా మురళీకృష్ణా చంద్రకళ దంపతులు
ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితులు, గత కొన్ని సంవత్సరాలుగా కాపా దంపతులు వైద్య సేవలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఎంతోమందికి అండగా నిలిచిన కుటుంబం, ఏ పదవి లేకుండానే సేవా కార్యక్రమాల్లో అంతగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించిన డాక్టర్ కాపా మురళీకృష్ణా చంద్రకళ దంపతులు ప్రజాప్రతినిధిగా ఉంటే ప్రజలకు మరింత సేవలు అందిస్తారు,
డాక్టర్ చంద్రకళ వైరా మున్సిపాలిటీలోని ఆరో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు, నామినేషన్ వేసిన నాడు నుండి నేటి వరకు కాపా చంద్రకళ ఆమె భర్త కాపా మురళీకృష్ణా వార్డు ప్రజలతో మమేకమై వారిలో ఒకరిలా ఉంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించేందుకు కౌన్సిలర్ అభ్యర్థిగా డాక్టర్ చంద్రకళాను గెలిపించాలని అంటున్నారు .ప్రచార పర్వంలో దూసుకుపోతున్న కాపా చంద్రకళ మాట్లాడుతూ రాష్ట్రంలో నడుస్తున్న ప్రజాపాలన గురించి చెప్పవలసిన అవసరం ఉంది ,ఎందుకంటే అధికారం చేపట్టిన తర్వాత ప్రతి ఇంటికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి అలాంటి సంక్షేమం అభివృద్ధి అర్హులైన ప్రతి పేదవాడికి అందించడమే ప్రజాపాలన ధ్యేయం అన్నారు .ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆరో వార్డు అభివృద్ధి బాధ్యత మరింత భుజాస్కందాల మీద వేసుకుంటామని మోడల్ వార్డుగా తీర్చిదిద్దాము మీరందరూ ఆ అవకాశాన్ని కల్పించి చేతి గుర్తుకు ఓటేసి నన్ను ఆశీర్వదించి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించండి అని డాక్టర్ చంద్రకళ తెలిపారు .వైరాలో మారుమూల ప్రాంతం ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చాము, లయన్స్ క్లబ్ ద్వారా డాక్టర్ కాపామురళీకృష్ణ ఎంతో మంది విద్యార్థులకు లాప్టాప్ లు పంపిణీ ఆర్థిక చేయూత అందించి ఉన్నత స్థాయికి పంపినారు, వృద్ధులకు మేమున్నాము అని నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. లయన్ ఐ కేర్ హాస్పిటల్ ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షల నిర్ణయించి వైద్య సేవలు అందించారు .భవిష్యత్తులో కూడా సేవారంగంలో మా కుటుంబం ఎప్పుడు ప్రజలకు అండగానే ఉంటుంది అని అన్నారు .ఒక్కసారి వార్డు ప్రజలు ఆలోచించి వార్డు అభివృద్ధిపై ఎవరి పాలన బాగుంటుంది ఎవరు ఏమి చేయగలుగుతారు అని గ్రహించి ఒక్క ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించండి ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపెట్టే బాధ్యత నాది. వార్డు మౌలిక వసతుల కల్పనలో నిరంతర కృషి ఉంటుంది అభివృద్ధికి ఆటంకం లేకుండా చేస్తానని హామీ ఇస్తున్నానని ఆరో వార్డు ప్రజలను కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ కాపా చంద్రకళ కోరారు.

# 20వ వార్డులో గెలుపు దిశగా ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు..

నన్ను దీవించి గెలిపించండి, అభివృద్ధి చేస్తా..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 వైరా ( అక్షరం న్యూస్)**

20వ వార్డులో ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలిసి తనను ఉండ్రు వరలక్ష్మి ఆశీర్వదించి గెలిపించాలని కోరుతున్నారు.ప్రజల్లో విస్తృత మద్దతు లభిస్తున్న ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ప్రజాదరణలో ముందంజలో కొనసాగుతున్నారు. ప్రజా సమస్యలపై అవగాహనతో, అందుబాటులో ఉండే నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను గెలిపించండి 20వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రజల సేవలో ముందుంటానని తెలిపారు.అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రచారం వల్ల ఉండ్రు వరలక్ష్మి గెలుపు దిశగా దూసుకుపోతున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..
కాంగ్రెస్ పార్టీ 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి పోటీ చేస్తున్నాను మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం..

**- పెద్దపల్లి మున్సిపల్ 24 వార్డులో ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని, అమర్ నగర్ 24వ వార్డులో బీజేపీ అభ్యర్థి తాటిపర్తి సుధ రాజగోపాల్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నా ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజి ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి నిర్వహించారు. స్థానిక ప్రజలను పలకరిస్తూ బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్తులను గెలిపించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు. పలు దుకాణాలు, ఇంటింటికి తిరుగి బీజేపీ కరపత్రాలు అందజేస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు జన నిరాజనాలు జై బీజేపీ నినాదాలు. పెద్దపల్లిలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. సురభికాలనీ అమర్ నగర్ 24వ వార్డులోనూ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ప్రచారంలో మహిళలు బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై బీజేపీ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వ నిదులు రావాలని ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలి కేంద్ర ప్రభుత్వ నిదులతోనే మున్సిపాలిటీలలో అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిదులు లేవని ఆ విషయాన్ని స్వయంగా సీఎం చెప్తున్నారన్నారు మీమీ. వార్డులలో అభివృద్ధి చేయాలంటే స్టేట్ గవర్నమెంట్ లో ఫండ్స్ లేవు కాబట్టి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అభ్యర్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు పనిచేసే వ్యక్తి నూగిళ్ల మల్లయ్యను గెలిపించండి

### 21 వార్డులో మల్లయ్యకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్
పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 21వ వార్డు నూగిల్ల మల్లయ్యకి మద్దతుగా గడప పడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి నూగిళ్ళ మల్లన్న గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లని ఓట్లు అభ్యర్థించారు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నూగిళ్ళ మల్లయ్యను ఈనెల ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నూగిళ్ళ మల్లన్న కౌన్సిలర్ గా గెలిస్తే 21వ వార్డు మరింత సుందరంగా మారుతుందని అన్నారు. రాజకీయాల్లో పలు పర్యాయాలు ఓటమెరగని నాయకుడిగా మల్లయ్య ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో గెలిస్తే పట్టణం సుందరంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 23వ వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యం: కాంగ్రెస్ అభ్యర్థి జంగం కల్పన

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 8 /అక్షరం న్యూస్ –
23వ వార్డు సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తాను ఎన్నికల బరిలో నిలుస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగం కల్పన అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.
గత ఐదేళ్లుగా ప్రస్తుత కౌన్సిలర్ గుజ్జ రవి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లి, 23వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని జంగం కల్పన ధీమా వ్యక్తం చేశారు. ముచ్చర్ల మల్లయ్య ఆశీస్సులతో పాటు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సహకారంతో వార్డులో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు.
తన ఎన్నికల ప్రచారంలో భాగంగా జంగం కల్పన పలు కీలక హామీలను వెల్లడించారు. వార్డులో ఇళ్లు లేని ప్రతి పేదవాడికి దశలవారీగా 25 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించేలా కృషి చేస్తానని తెలిపారు. స్టేషన్ రోడ్డు కాలనీలో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు అందేలా చూస్తానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టాల పంపిణీకి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా రక్షణలో భాగంగా కాలనీలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, కోతులు, వీధి కుక్కల బెడద నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



# సిపిఐ అభ్యర్థుల గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు.

**డబ్బు రాజకీయాలకు చెక్ పెడదాం.**
**జనరంజక పాలనకు సిపిఐ అభ్యర్థులను గెలిపిద్దాం.**
**ఇంటింటికీ చేరిన ఎర్రబాట ప్రచారం.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 8 / అక్షరం న్యూస్ – : కొత్తగూడెం కార్పొరేషన్‌కు జరుగుతున్న పాలకవర్గం ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని, డబ్బు రాజకీయాలకు ఈ ఎన్నికలు చెక్ పెట్టనున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని 53, 59, 60, 15, 49 డివిజన్లలో జరిగిన ఇంటింటి ప్రచారం, రోడ్ షోల్లో పాల్గొన్నారు. ప్రధాన సెంటర్లలో జరిగిన సమావేశాల్లో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రత్యక్షమయ్యే నాయకులతో ప్రజలకు ఒరిగేదేమీలేదని, వారి మోసపూరిత మాటలు, శుష్కవాగ్దానాలు నమ్మి మోసపోవద్దన్నారు. వందేళ్లుగా ప్రజల మధ్యవుంది సేవలందిస్తున్న సిపిఐని ప్రజలు ఆదరించి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో మరింత అభివృద్ధిని సాధించుకునేందుకు విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. జనరంజక పాలన సిపిఐతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు బండి నర్సింహా, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి, కనుకుంట్ల శాంతి, బోయిన విజయ్ కుమార్, పట్టణ
పాల్గొన్నారు.



# వ్యూహకర్త.. విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం..

**దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే".. ఈనెల 10న పొంగులేటి 'మహాబలం' తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం.. సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో ఆయనొక అజేయ శక్తి. ప్రతి పల్లెకూ ఆయన పేరు ఒక భరోసా. వ్యూహం ఆయన ఇంటి పేరు.. నమ్మకం ఆయన నైజం. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కవచంలా, ఆయన రాజకీయ సామ్రాజ్యానికి అపర చాణక్యుడిలా నిలుస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం ఈ నెల 10వ తేదీ సందర్భంగా ప్రత్యేక కథనం.



నమ్మకానికి మారుపేరు.. పొంగులేటి వెన్నంటే...

బంధుత్వంలో మేనల్లుడే అయినా, బాధ్యతలో పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నిలువెత్తు అండగా నిలిచారు దయాకర్ రెడ్డి. 2013లో పొంగులేటి రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుండి కష్టకాలంలో నీడలా, విజయాల్లో తోడుగా ఉంటూ ఒక అచంచలమైన శక్తిగా ఎదిగారు. 2019లో పొంగులేటికి ఎంపీ టికెట్ దక్కకపోయినా, ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ఆయన ప్రాభవం తగ్గకుండా క్షేత్రస్థాయిలో కేడర్ ను సమన్వయం చేయడంలో దయాకర్ రెడ్డి చూపిన చొరవ అసాధారణం. ఏ పార్టీలో ఉన్నా పొంగులేటి మాటే శిరోధార్యంగా భావించే దయాకర్ రెడ్డి, నేడు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి గా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో అత్యంత కీలక వ్యక్తిగా చక్రం తిప్పుతున్నారు.





ఆత్మీయ సమరం.. విజయానికి వారధి...

గత ప్రభుత్వ హయాంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన 'ఆత్మీయ సమ్మేళనాలు' ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రను మలుపు తిప్పాయి. పొంగులేటి పిలుపునిచ్చిన ఈ సమ్మేళనాలను విజయవంతం చేయడంలో దయాకర్ రెడ్డి పాత్ర అమోఘం. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఏ చిన్న పల్లెను అడిగినా అక్కడి రాజకీయ సమీకరణాలు ఆయనకు అరచేతిలో వెన్నపూసలా సుస్పష్టం. ఏ మండలంలో ఎవరికి ఎంత పట్టుంది, ఎవరిని ఎప్పుడు చేరదీయాలి అనే విషయాల్లో ఆయన వేసిన పక్కా ప్లానింగ్ వల్లే ఆ సమ్మేళనాలు ప్రభంజనాన్ని సృష్టించాయి. అధికారుల అడ్డంకులు, రాజకీయ ఒత్తిళ్లను చాకచక్యంగా దాటుకుంటూ ఊరూరా పొంగులేటి వర్గాన్ని ఏకం చేయడంలో దయన్న చూపిన కార్యదక్షత అద్వితీయం.

సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...

సామాన్య కార్యకర్త నుంచి ప్రజల వరకు ఎవరికి ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చే మొదటి పేరు దయాకర్ రెడ్డి. మంత్రి పొంగులేటి దృష్టికి ఏ విషయాన్ని తీసుకెళ్లాలన్నా ఆయనే ఒక బలమైన వారధి. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ఓపికగా విని, దాన్ని మంత్రి దగ్గరకు చేర్చి పరిష్కారం అయ్యే వరకు వెన్నంటే ఉండి భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకత. "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే" అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. పాలేరు పట్టాభిషేకంలో కీలక పాత్ర పోషించిన ఆయన, నేడు అధికారానికి, సామాన్యుడికి మధ్య ఒక గట్టి వంతెనలా నిలుస్తున్నారు. అందుకే ఈ నెల 10న దయాకర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, పొంగులేటి అభిమానులు పండుగలా వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

## ఎన్నికల ప్రచారంలో గెలుపు దిశగా దూసుకెళుతున్న.. డాక్టర్ కొలుగూరి సురంజన్

**హారతి ఇచ్చి ఆశీర్వదిస్తున్న మహిళలు.**
**ఒక్కసారి అవకాశం ఇవ్వండి వార్డు అభివృద్ధి చేసి చూపిస్తాను.**
**బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ సురంజన్**



కరీంనగర్/ జమ్మికుంట/ ఫిబ్రవరి 08/ అక్షరం న్యూస్: మున్సిపాలిటీలోని 16వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రెండవ సాధారణ ఎన్నికల్లో 16వ వార్డు కౌన్సిలర్ గా డాక్టర్ కొలుగూరి సురంజన్ దూసుకెళ్తున్నాడు. డాక్టర్ సురంజన్, జమ్మికుంట పట్టణము, పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు. డాక్టర్ వృత్తిలో ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు చేసి నిరుపేద ప్రజలకు అండగా నిలిచారు. భార్యాభర్తలు ఇద్దరూ డాక్టర్లు కావడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. డాక్టర్ సురంజన్ మున్సిపల్ ఎన్నికల్లో 16వ వార్డు సభ్యులుగా నిలబడడం మా అదృష్టం అని ప్రజలు భావిస్తున్నారు. యువకులు పెద్ద ఎత్తున నినాదాలతో జై కొట్టుకుంటూ వార్డులలో ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి నన్ను ఆశీర్వదించండి. నిరంతరం మీ సేవకుడిగా ఉంటా. వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా అని అన్నారు. వార్డులో సీసీ రోడ్లు మురికి కాలువలు విద్యుత్ సౌకర్యము విద్యుత్ దీపాలు అర్హులైన వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పింఛన్ సౌకర్యము అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు పక్కా గృహములు మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రార్థించారు, కార్యక్రమంలో వార్డు లోని ప్రజలు యువకులు మహిళలు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో జోరుగా దూసుకెళ్తున్న ఎల్కపెల్లి రాజేష్.



**కరీంనగర్/ జమ్మికుంట/ ఫిబ్రవరి 08/అక్షరం న్యూస్ :**
జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి 16వ వార్డు కౌన్సిలర్ గా ఎల్కపెల్లి రాజేష్ వార్డు ప్రజల ఆదరణతో ప్రత్యర్థులకు పోటాపోటీగా నిలుస్తున్నాడు. 16వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ప్రజలలో ఒకడిగా గడప గడపకు ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలు వింటూ ఆయన సాగిస్తున్న ప్రచారం ప్రజల్లో నేనున్నాను అనే నమ్మకాన్ని వ్యక్తపరిస్తోంది. ప్రభుత్వం వారు పేదలకు, మహిళలకు, యువతకు అందించేటువంటి సంక్షేమ పథకాలను త్వరితగతిన అందేలా చేయడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, యువత, ఉపాధి, మహిళల భద్రతే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రచారంలో మహిళలు యువత ఆయన వెన్నంటే ఉండి ఆయన గెలుపుకు కృషి చేస్తామని అన్నారు ప్రజల ఆశీర్వాదం ఉంటే గెలుపుతో మీ ముందుంటానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# చేయి గుర్తుకే ఓటు వేయండి అభివృద్ధి నా బాధ్యత

## భారీ మేరటితో మున్సిపల్ అభ్యర్థులను గెలిపించండి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ఉధృతమైంది, ఇందులో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వార్డు వార్డునా సుడిగాలి పర్యటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన 3వ వార్డు అభ్యర్థి మొలుగూరి కమల్, 5వ వార్డు గుజ్జుల కుమార్, 10వ వార్డు అక్కపల్లి సుజాత క్రాంతి కుమార్, 11వ వార్డు పూదరి అనూష-మహేందర్, 19వ వార్డు నల్లాల పద్మ, 20వ వార్డు బండి రమ్యకృష్ణ, 22వ వార్డు ఉప్పు స్వరూప-రాజు, 25వ వార్డు బూత్కూరి జానవి, 26వ వార్డు సుధమల్ల అమ్రేష్, 30వ వార్డు సాజిదా భానులతో పాటు ఇతర అభ్యర్థుల తరపున ఇంటింటికీ తిరుగుతూ,గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఓటర్లు తీసుకుంటే, పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను భుజాన వేసుకుంటానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు. రూ.10 ఆరోగ్యశ్రీ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం,బస్సు డిపో, బైపాస్ రోడ్డు మరియు సన్న బియ్యం వంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయింపు చేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చే విపక్షాల మాయమాటలను నమ్మవద్దని, ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రచార వాతావరణాన్ని హోరెత్తించారు

## ఫోటోగ్రఫీ రంగంలో జమ్మికుంట వాసికి అరుదైన గౌరవం

**- విజయగిరి రాంబాబుకు 'హానర్' పురస్కారం**

కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 08/అక్షరం న్యూస్:

ఫోటోగ్రఫీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్న కరీంనగర్ జిల్లా, జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు మరో ప్రతిష్టాత్మక మైలురాయిని అధిగమించారు. సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో, ఆదివారం రోజున హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు గౌరవప్రదమైన 'హానర్' ధ్రువీకరణ పత్రాన్ని ప్రదానం చేశారు.

- ప్రముఖుల చేతుల మీదుగా సత్కారం

ఫోటోగ్రఫీలోని వివిధ విభాగాల్లో రాంబాబు కనబరుస్తున్న సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాన్ని గుర్తించిన అకాడమీ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ఈ వేడుకలో ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, జేఎన్‌యూ హెచ్ఓడీ ఏ.ఆర్. కమల్ రాయ్, ఎం.సి. శేఖర్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ జాతీయ అధ్యక్షుడు జి.ఆర్. సత్యనారాయణ, ఏ.కే. అగర్వాల్ తదితరులు పాల్గొని రాంబాబును ఘనంగా సత్కరించారు.

- అవార్డుల పరంపర

రాంబాబు గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించిన పలు రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొని తన ప్రతిభతో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. తాజా అంతర్జాతీయ స్థాయి గుర్తింపుతో ఆయన కీర్తి కిరీటంలో మరో విదేశీ గౌరవం చేరినట్లయింది. ఈ సందర్భంగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, మిత్రులు మరియు ప్రముఖులు రాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ విజయం తోటి ఫోటోగ్రాఫర్లకు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.




# మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి. ప్రణవ్

## 24వ వార్డు అభ్యర్థి అరికెల స్రవంతికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్.

కరీంనగర్/ జమ్మికుంట/ఫిబ్రవరి 08/అక్షరం న్యూస్ :
జమ్మికుంట మున్సిపాలిటీ 24 వ వార్డులో ఎన్నికల వాతావరణం హోరాహోరీగా సాగుతోంది, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరికేలా స్రవంతికి మద్దతుగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రణవ్ కోరారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణ ప్రజలు ఈసారి మార్పును కోరుకుంటున్నారని పదేళ్ల తర్వాత అన్ని వర్గాలకు అందుబాటులో సంక్షేమ పథకాలు అమలు చేశామని ఇది పదేళ్లు ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ఎందుకు చేయలేదని విమర్శించారు. 12 ఏళ్లుగా ఉన్న ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 12 ఏళ్లుగా తీసుకురాని నిధులు ఎన్నికలు రాంగానే ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారా గ్రామాలు, వార్డుల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మికుంట హుజూరాబాద్ పట్టణాలకు 15 కోట్లు కేటాయించామని భవిష్యత్తులో రెండు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. ముఖ్యమంత్రి మంత్రులతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకువస్తామని తెలిపారు, కౌశిక్ రెడ్డికి లొల్లిలు తప్ప అభివృద్ధిపై ధ్యాస ఉండదని ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఏ రోజు అభివృద్ధి గురించి ఆలోచించలేదని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి అరికెల స్రవంతిని గెలిపించుకొని వార్డులోని ప్రజలు సంక్షేమ పథకాల బాట పట్టాలని ప్రజలందరూ బాగుండాలని ఆయన కోరుకున్నారు ,కాంగ్రెస్ పార్టీ ఉన్నంతవరకు ప్రజలకు ఏ లోటు ఉండదని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని రవి, తెలంగాణ జన సమితి, రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, అన్ని వార్డుల అభ్యర్థులు, వార్డు ఇన్చార్జిలు,సీనియర్ నాయకులు,వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పట్టణ ప్రగతి కాంగ్రెస్ తో మాత్రమే సాధ్యమవుతుంది ..

## ఇల్లందు 11 12 13 వార్డులలో మల్లి బాబు యాదవ్ వినూత్న ప్రచారం ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)

పల్లెల అభివృద్ధితోపాటు పట్టణ ప్రగతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యమవుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భూ అక్రమ దందాలు, పేదల ఇండ్లు తొలగించడం, సింగరేణి బొగ్గును అక్రమ మార్గాల్లో తరలించడం తప్ప ఇల్లందు మున్సిపాలిటీకి ఒరిగింది ఏమీ లేదని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి అన్నారు.ఇల్లందు మున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన దగ్గర నుండి రాజకీయ పక్షాలు వినూత్న ప్రచారాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లిబాబు యాదవ్ కుమ్మరి వాళ్ళ ఇళ్ళల్లో సారెలు పట్టి కుండలు చేయడం, కట్టలు కొట్టే
వారి దగ్గర గొడ్డలితో కట్టెలు కొట్టడం లాంటి కార్యక్రమాల ద్వారా ఓటర్లను ఆకర్షిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఉండేదని, ఎప్పుడైతే కార్పొరేట్ పార్టీలు పరిపాలన చేస్తున్నాయో కులవృత్తులు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని, సరైన జీవనోపాధి లేక పెద్దపెద్ద బడా కంపెనీల దగ్గర పనిచేయాల్సిన దుస్థితికి వచ్చిందని, గతంలో తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ కూడా బిజెపి లాంటి పార్టీలకు వత్తాసు పలికి ప్రభుత్వ ఖజానాన్ని నిలువు దోపిడీ చేసిందని, మళ్లీ వాళ్ళ మాయ లో పడి మోసపోవద్దని, ఈ విషయాన్ని కమ్యూనిస్టు సోదరులు కూడా దృష్టిలో పెట్టుకుని అభివృద్ధికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అభ్యర్థి వెంకటలక్ష్మి, 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 13వ వార్డు అభ్యర్థి మదుగు సాయి సుధ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,



ధనియా కుల హనుమంతరావు,
రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్దిని హరిబాబు, గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్, కె. మధు, కోపెల్ల రవి, గంగరాజు, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, మద్ది జంపయ్య, వెంకన్న మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

## గత ప్రభుత్వం 10 సంవత్సరాల గా చేయలేని అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధివైపు అడుగులు వేస్తోంది.

### -ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 08/అక్షరం న్యూస్:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని
17వ వార్డులో గడపగడపకు గత 4 రోజులుగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి రమేష్ మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్( పరిశీలకులు ) ఇంగిలే రామారావు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, తెలంగాణ రాష్ట్రం అస్తవ్యస్తమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి రెండు 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 2 లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా కోరారు. జమ్మికుంట మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామన్నారు. ఉచిత సన్నబియ్యం పథకంతో దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. రాబోయే మూడేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. అభివృద్ధి కావాలంటే 30 వార్డులలో నిలుచున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. స్థానికుడు ఉత్సాహవంతుడు,యువకుడు సుంకరి రమేష్ అన్న గారిని గెలిపించాల్సిందిగా కోరారు. 11వ తేదీన జరిగే ఎలక్షన్లలో సీరియల్ నెంబర్ 5 చేతి గుర్తుకు ఓటు



వేయాల్సిందిగా మహిళలను,పెద్దలను వృద్ధులను, యువకులను ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఒక్క అవకాశం ఇవ్వండి మీ బిడ్డగా సేవ చేస్తా అంటూ సుంకరి రమేష్ 17వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. 17వ వార్డులో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని అన్నారు. అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి రమేష్ దేవస్థానం ధర్మకర్తలు పరమేష్, కిరణ్, గోపాల్ రెడ్డి, మల్లేష్, కమలాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మేకల సురేష్, ప్రణయ్ యూత్ కాంగ్రెస్ నాయకులు 17వ వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం.

## ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుంది. రెండేళ్లలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు.

### -బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోడేటి రామస్వామి

కరీంనగర్/ జమ్మికుంట/,ఫిబ్రవరి 08/ అక్షరం న్యూస్:
జమ్మికుంట మున్సిపాలిటీ కొత్తపల్లి17వ వార్డులో ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోడేటి రామస్వామి జోరుగా దూసుకెళ్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 17వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పోడేటి రామస్వామి భారీ ఎత్తున గడప గడపకు ఓటు అభ్యర్థిస్తూ ప్రజలను కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రచారం అనంతరం మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండాను ఎగిరేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు



గ్యారెంటీల పేరుతో 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతికత లేదని,అధికార దాహంతో ఆచరణ యోగ్యం కానీ ఆరు గ్యారంటీలతో పేరుతో హామీలిచ్చి పంచాయతీ, మున్సిపాలిటీలో బహిరంగ సభలు నిర్వహిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గల్లంతు కావడం ఖయమన్నారు. వార్డు ప్రజలు వారి అమూల్యమైన ఓటును 3.నంబర్ కారు గుర్తుకు వేసి వార్డు అభివృద్ధికి బాటలు వెయ్యాలని ఆయన కోరారు.

# వార్డు సమస్యల పరిష్కారం కై సిపిఎం అభ్యర్థిని గెలిపించండి.

### -సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 08/అక్షరం న్యూస్:**
వార్డు సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ 22వ వార్డు అభ్యర్థిని వడ్లూరి దివ్య కిషోర్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిపిఎం అభ్యర్థి దివ్య కిషోర్ గెలుపు ను కాంక్షిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే వార్డు అభివృద్ధి జరుగుతుందన్నారు.
ఓటర్లు మద్దతు తెలిపి గెలిపించాలన్నారు. మతోన్మాద బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించాలన్నారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ కార్మికులను కష్టజీవులను మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలు తెస్తున్నారని, అందులో భాగంగానే 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా గా చేయడం, విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టం తీసుకురావడం, వి బి జి రాంజీ చట్టం పేరుతో ఉపాధి కూలీల పుట్టగొట్టే చట్టాలు తీసుకొచ్చారన్నారు.
దేశంలో ఉపాధి లేక నిరుద్యోగ యువత పక్కదారి పడుతున్నారని, నిరుద్యోగ యువత కోసం పరిశ్రమల స్థాపన లేదనీ దుయ్యబట్టారు.
ప్రచారంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్, దండిగారి సతీష్, బాసిర సంపత్ రావు, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, గడ్డం శోభన్, తదితరులు పాల్గొన్నారు.


# బీఎంఎస్ అధ్యక్షుడిగా సుంకరి మల్లేశం ఎన్నిక







**రామగుండం ఎన్టీపీసీ బీఎంఎస్ నాయకుల శుభాకాంక్షలు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఆల్ ఇండియా 21వ భారతీయ మజ్దూర్ సంఘ్ మహాసభలు ఒడిశా రాష్ట్రం పూరి పట్టణంలో ఈ నెల 6, 7, 8 తేదీల్లో ఘనంగా జరిగాయి.
ఈ మహాసభల్లో ఎన్టీపీసీ కేంద్ర నాయకుడు, ఎన్బిసి మెంబర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సుంకరి మల్లేశం ను భారతీయ మజ్దూర్ సంఘ్ అఖిల భారత అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కార్మిక ఉద్యమాల్లో దీర్ఘ అనుభవం కలిగిన సుంకరి మల్లేశం, బీఎంఎస్‌లో సాధారణ కార్యకర్తగా చేరి, క్రమంగా వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తూ అఖిల భారత స్థాయి నాయకుడిగా ఎదిగారు. ఎన్టీపీసీలో కార్మిక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తూ, జాయింట్ పెర్ఫార్మెన్స్ కమిటీ సభ్యుడిగా కూడా సేవలందించారు.
అలాగే ఎన్టీపీసీ అదనపు జాతీయ కార్యవర్గ సభ్యుడు రామ్‌నాథ్ గణేష్‌ను కార్యదర్శిగా, ఎన్టీపీసీ ఫరీదాబాద్‌కు చెందిన అశోక్ కుమార్‌ను భారతీయ మజ్దూర్ సంఘ్ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.
ఎన్టీపీసీకి చెందిన ముగ్గురు నాయకులు అఖిల భారత స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం సంస్థకు గర్వకారణమని కార్మిక వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.
ఈ సందర్భంగా రామగుండం గుర్తింపు యూనియన్ ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్ (బీఎంఎస్) అధ్యక్షుడు కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్. సాగర్ రాజు, వర్కింగ్ అధ్యక్షుడు గొల్ల మహేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చల్లా సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, టేకా మజ్దూర్ యూనియన్ అఖిల భారత అధ్యక్షుడు కంది శ్రీనివాస్, రామగుండం ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు బండారి కనకయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్ నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రామగుండం మున్సిపల్ పోలింగ్ కేంద్రాల్లో వసతుల ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
ఫిబ్రవరి 11 న మునిసిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లోవసతులు ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు , సిబ్బందితో సమీక్షించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగు నీరు , మరుగు దొడ్లు , విద్యుత్ దీపాలు , చక్రాల కుర్చీలు తదితర కనీస వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు . అలాగే ఓటర్ల సహాయార్థం హెల్ప్ డెస్క్ , వైద్య శిబిరం తో పాటు అవసరమైన సేవలు అందించడానికి వలంటీర్లను కూడా సిద్దంగా ఉంచాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా ఆయా పోలింగ్ కేంద్రాల్లో సంబందిత వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , ఆర్ ఓ ఆంజనేయులు , డి . ఇ శాంతి స్వరూప్ , ఎ ఇ జమీల్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

**ఇందిరమ్మ రాజ్యంలో కొత్తగూడెం**
**రూపు రేఖలు మారుతాయి ...**
**సుజాతనగర్ ప్రాంతంలో**
**డోర్ టు డోర్ క్యాంపెయిన్ ..**
**టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు**





భద్రాద్రి కొత్తగూడెం/జిల్లా ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ ప్రాంతంలో గల 20, 21, 22 , 23 డివిజనల్ లో సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంతో పాటు 21వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ అభ్యర్థులతో పాటు స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలు పంచుతూ చేతి గుర్తు ,సుత్తి కొడవలి గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తున్నటువంటి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు . ముందుగా డివిజన్లోని వివిధ ప్రాంతాలలోకాంగ్రెస్ ,సిపిఎం పార్టీల నాయకులు ఉత్సాహంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు . ఈ సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని , రాబోయే రోజులలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన అంటూ , కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరటం ఖాయమని , కొత్తగూడెం ఆదర్శ కార్పొరేషన్ తయారవ్వాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని ఆయన అంటూ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తు తో పాటు , కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం 21 వ వార్డు అభ్యర్థి సుత్తి కొడవలి గుర్తుపై ఓటేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తూ ప్రచారం కొనసాగించారు . ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు స్థానిక కాంగ్రెస్ సిపిఎం నాయకులు , కార్యకర్తలు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .





# భానుసప్తమి మహా యోగంలో అరుణ యాగం





## భక్తులతో కిటకిటలాడిన భక్తాఆంజనేయ స్వామి ఆలయం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8

భానుసప్తమి మహా యోగాన్ని పురస్కరించుకుని ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ భక్తాఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం 8.00 గంటలకు అరుణ హవన (అరుణ యాగం) కార్యక్రమాన్ని ఆలయ కమిటీ, ఎన్టిపిసి వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూర్య భగవానుని అనుగ్రహంతో మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం, కుటుంబ సౌఖ్య సంపదలు సిద్ధించాలని ఆకాంక్షిస్తూ ఈ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అరుణ యాగం అనేది సూర్య దేవునికి అంకితమైన విశిష్ట హోమం. ఇది శారీరక వ్యాధులు తొలగి ఆరోగ్యం చేకూరాలని, మనస్సుకు స్థిరత్వం కలగాలని, జీవితంలో ఎదురయ్యే ఆటంకాలు తొలగిపోవాలని నిర్వహించే పవిత్ర కర్మగా శాస్త్రాలలో పేర్కొనబడింది. ముఖ్యంగా భానుసప్తమి రోజున నిర్వహించిన అరుణ హవనం అత్యంత ఫలప్రదమని పండితులు తెలిపారు.

ఈ అరుణ హవన కార్యక్రమాన్ని కవి కృష్ణమాచార్యులు నేతృత్వంలో ఆలయ పూజారి గోపినాథాచార్యులు, అనిరుధ్ ఆచార్యులు, సత్యప్రసాద్‌లు వేద మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు సూర్యనమస్కారాలు చేసి, హోమాగ్నిలో ఆహుతులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమానికి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా



హాజరై స్వామివారిని దర్శించుకుని యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, ఆరోగ్యం అందిస్తాయని పేర్కొన్నారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో నిండిపోయింది. చివరగా తీర్థ ప్రసాద వినియోగంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీపతిరావు సాగర్ రాజు బాలయ్య విజయ్ కుమార్ సిగ్ధర్ శ్రీనివాస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండంలో ఆరోగ్య మేళా ప్రారంభించిన ఈ డి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆరోగ్యం, ఫిట్‌నెస్, కుటుంబ సంక్షేమాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో ఆదివారం ఈకో పార్క్ రోడ్డులో ప్రతిపాదిత ఆరోగ్య పథ్ వద్ద వెల్‌నెస్ మేళా (ఆరోగ్య మేళా) ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఎన్టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత ప్రారంభించారు.

ఉదయం 6.30 గంటల నుంచి ప్రారంభమైన ఈ మేళాలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా, జుంబా సెషన్లు, ఫిట్‌నెస్ గేమ్స్, ఆరోగ్య అవగాహన స్టాళ్లు, వీధి నాటకం, సంగీత కార్యక్రమాలు, చిన్నారుల కోసం పోస్టర్ ప్రదర్శనతో పాటు ఆరోగ్యకర ఆహార కౌంటర్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

శరీర ఆరోగ్యం, మానసిక ఆనందం, సామాజిక ఐక్యత లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఎన్టీపీసీ రామగుండం సంస్థ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తన నిబద్ధతను చాటిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్‌ఆర్ విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ నేతలు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు 6 గ్యారెంటీ లతో తెలంగాణ ప్రజలను మోసం చేసింది



## = మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

420 హామీలు 6 గ్యారెంటీ లతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ , కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి ఆధ్వర్యంలో 26,27,25,2, 37, 35,56,45 డివిజన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంచార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

420 హామీలు 6 గ్యారెంటీ లతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు చేసింది ఏమి లేదని అన్నారు

రైతులకు రైతుబంధు మహిళలకు 2500, తులం బంగారం, అవ్వ తాతలకు 4000 పింఛన్లు విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని చెప్పి అన్ని వర్గాలను మోసం చేశాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ గారు ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా లక్ష రూపాయలు ఇచ్చిండు, కానీ ఓట్లు కావాలి కాబట్టి తులం బంగారం తో పాటుగా తులం బంగారం ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిందని అన్నారు.

కార్పోరేషన్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి రోజుకో అబద్ధం చెబుతూనే ఉన్నాడన్నారు.

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదు.. మార్పు కావాలని కాంగ్రెస్ పూర్తిగా అవాస్తవాలు ప్రచారం చేయడం జరిగింది, ప్రజలు కూడా ఈ అబద్ధపు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి ఇప్పుడు బాధపడుతున్నారు.

ఆశపడడం తప్పు కాదు ఆశ పెట్టి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కి మోసం చేయడం తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఇదే జరుగుతుందని అన్నారు



రామగుండం కార్పోరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ సభ్యులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్ కౌశిక లత బోడ్డుపల్లి శ్రీనివాస్ పొన్న విజయ్ గౌడ్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## కోతులను తప్పించబోయి ఆటోపల్టీ...

### ఒకరికి తీవ్ర గాయాలు.. ముగ్గురికి స్వల్ప గాయాలు..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 /తల్లాడ (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నూతనకల్లు గ్రామం ఎస్సీ కాలనీ సమీపంలో కూలీలతో వెళుతున్న ఆటో ప్రధాన రహదారిపై
కోతులను తప్పించబోయి పల్టీ కొట్టింది ప్రమాదం లో ఒకరికి తీవ్రగాయాలు నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి కల్లూరు మండలం
బోడుమల్లె గ్రామానికి చెందిన 15 మంది
తల్లాడ మండలంలో మొక్కజొన్న పీకలు విరిసేందుకు ఆటోలో వస్తుండగా నూతనకల్లు గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై కోతులు గుంపు రావడంతో ఆటో డ్రైవర్ బ్రేక్ వేయడంతో ఆటో పల్టీ కొట్టింది ఈ ప్రమాదంలో ఐదుగురు కూలీలకు గాయాలయ్యాయి వెంటనే స్థానికులు గాయపడ్డ కూలీలను ఆటోలో ఆసుపత్రికి తరలించారు దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని కూలీలు ఊపిరి పీల్చుకున్నారు ప్రమాద సంఘటనపై తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ కేసు నమోదు చేశారు.

# ఎన్ టి పి సి సమీపంలోని వివిధ డివిజన్లలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ విస్తృత ప్రచారం .. మేడిపల్లి సెంటర్లో కార్నర్ మీటింగ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

మగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం 03, 37, 04, 09 డివిజన్లతో పాటు ఎన్‌టీపీసీ మేడిపల్లి సెంటర్, టౌన్షిప్ పవర్ హౌస్ కాలనీల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాగా ఈ కార్యక్రమాల్లో పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని, ఆ అభివృద్ధి కొనసాగింపుకోసం రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.

ప్రతి అర్హుడైన పేద కుటుంబానికి 76 జి.ఓ కింద ఇండ్ల పట్టాలు అందిస్తామని, గృహం లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని



కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి కాలనీలను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, ప్రజల నమ్మకంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి చేతి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కొనసాగిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు రహీం పశుల ప్రకాష్. మెరుగు భూలక్ష్మి

ఆసిఫ్ మడిపల్లి మల్లేష్ వెంగళ బాబు కొలను కవిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రామగుండం శాసనసభ్యులు ప్రచారానికి మంచి స్పందన లభిస్తుంది.



## కత్తెరసాల మల్లన్న పట్నాలు మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు





ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో జరిగే కత్తెరసాల మల్లన్న మల్లికార్జున స్వామి జాతర అత్యంత ప్రసిద్ధి చెందినది యాదవుల ఆరాధ్య దైవమైన ఈ స్వామి కళ్యాణం మహాశివరాత్రి సందర్భంగా జరుపుకునే పెద్దపట్నం వేడుకలు భక్తుల కోలాహలం ఒగ్గు పూజారులతో అత్యంత రమ్నీయంగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహంతో శివసత్తుల [illegible] జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఈ పట్నాల బ్రహ్మోత్సవ మహోత్సవానికి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల ఎల్లయ్య పల్లె సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కత్తెరసాల మల్లన్న మల్లికార్జున స్వామి దేవుని అవతారం అని పండుగ సమయంలో మహాశివరాత్రి కి ముందు పక్షం రోజులు ఈ వేడుకలు పెద్ద పట్టణం వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారని భక్తులు రంగురంగుల బియ్యప్పిండితో స్వామివారి కోసం పట్నాలు ముగ్గులు వేసి మొక్కులు సమర్పించుకుంటారని ఆ వేడుకను ఎంతో కనుల పండుగ జరుపుకుంటారని కళ్యాణం శివపార్వతుల స్వరూపంగా మల్లన్న స్వామి కళ్యాణోత్సవం ఒగ్గు కథలు భజనలతో జరుగుతుందని అన్నారు చాలా మహిమగల దేవుడని ఆ స్వామివారి దయవల భక్తులంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కనగర్తి సర్పంచ్ చొప్పరి సంధ్య రాణి కుమార్ మరియు గ్రామ పెద్దలు యాదవులు భారీ ఎత్తున భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు



# 18వ వార్డులో ప్రచార హోరు

- గర్జిస్తున్న సింహం
- ఐఎఫ్‌బి అభ్యర్థి సంపత్ ప్రచారానికి ప్రజాస్పందన

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ వార్డులో సింహం గుర్తుతో ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ (ఐఎఫ్‌బి) పార్టీ తరఫున కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న కొలుపాక సంపత్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు. ప్రచారంలో భాగంగా కళాబృందాల ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకుంటూ, ప్రతి ఇంటికి వెళ్లి తన గెలుపుకు సహకరించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పరిష్కారాలపై స్పష్టమైన హామీలతో ముందుకెళ్తున్నారు. ఈ ప్రచారంలో సంపత్ సతీమణి సుమలత కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమె తన అనుచరులతో కలిసి మహిళా ఓటర్లను చైతన్యపరుస్తూ, ఇంటింటా తిరుగుతూ సంపత్ గెలుపు కోసం ఓట్లను అభ్యర్థిస్తున్నారు. మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిరంతరం ప్రచారంలో పాల్గొనడం వార్డులో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆశీస్సులతో పాటు, ఆమె సోదరుడు కొలిపాక శ్రీనివాస్ సహకారంతో 18వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. వార్డులోని మౌలిక వసతుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను గెలుపొందితే రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చిత్తశుద్ధితో పనిచేస్తానని వివరిస్తూ ఓటర్లను చైతన్యపరుస్తున్నారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో 18వ వార్డులో సింహం గర్జన మరింత బలపడుతోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.





### రామగుండం మున్సిపల్ ఎన్నికల

## ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు.. తరలివచ్చిన ప్రజలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఓల్డ్ అశోక్ సెంటర్ ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించిన భారీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జనసంద్రంలా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఐఎన్‌టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్ హాజరయ్యారు. వారు ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత



కార్యక్రమాలను వివరించి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ఘన విజయం సాధించాలని ప్రజలను కోరారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధిని ప్రజల వద్దకే తీసుకువస్తోందని అన్నారు. జరుగుతున్న అభివృద్ధికి ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరోసారి స్పష్టంగా చూపించిందని నాయకులు పేర్కొన్నారు.



## 13వ వార్డులో దూసుకెళ్తున్న సింహం

- ఐఎఫ్‌బి కౌన్సిలర్ అభ్యర్థి గుల్వాడి తిరుమల్ ఇంటింటా ప్రచార హోరు




పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్;

పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డులో రాజకీయ వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వార్డులో సింహం గుర్తుతో ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ (ఐఎఫ్‌బి) పార్టీ తరఫున ఎన్నికల బరిలోకి దిగిన గుల్వాడి తిరుమల్ ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నారు. సాధారణ కార్యకర్తగా మొదలై ప్రజల మధ్యే పెరిగిన తిరుమల్, గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నించినప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఐఎఫ్‌బి పార్టీ నుంచి పోటీకి దిగడం ఇప్పుడు వార్డులో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామంతో ఆయన పట్ల ప్రజల్లో సానుభూతి, విశ్వాసం మరింత బలపడినట్లు కనిపిస్తోంది.

ఇంటింటా ప్రచారంలో తిరుమల్ మాట్లాడుతూ, "నన్ను గెలిపిస్తే 13వ వార్డును అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాను. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చిత్తశుద్ధితో పనిచేస్తాను" అని హామీ ఇస్తున్నారు. ప్రజల సమస్యలను నేరుగా విని, పరిష్కారాలపై స్పష్టమైన దృక్పథంతో ముందుకెళ్తున్న తిరుమల్ ప్రచారానికి వార్డులో విశేష స్పందన లభిస్తోంది. దీంతో 13వ వార్డులో సింహం గర్జన రోజు రోజుకూ బలపడుతోందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మె లో పాల్గొని సత్తా చాటండి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్




కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో ఎన్ టీ పీ సీ లో సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్‌లి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎన్నికల వాగ్దానాన్ని విస్మరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులకు మరణ శాసనం విధించారని ఆయన అన్నారు. 2026 ఏప్రిల్ ఒకటి తేదీ నుండి నాలుగు లేబర్ కోట్లను అమలు చేయాలని మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని, వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానమే యధావిదంగా కొనసాగించాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల కనీస వేతనం 26,000 ప్రకటించి, 2016 అక్టోబర్ 26 సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికుల్లో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే కార్మిక చట్టా అమలవుతున్నాయని ఆయన తెలిపారు. మిగిలిన 43 కోట్ల మంది కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు ప్రకటించి ఇవ్వాలని ఆయన మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నాలుగు లేబర్ కోడుల రద్దు కై జరిగే ఫిబ్రవరి 12 సమ్మె లో ఎన్ టి పి సి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టీ యు నాయకులు గుండు రాజన్న, దుర్గం రవీందర్, దండు రమేష్, చెట్టు పెల్లి రాజు, ముత్యాల నాగరాజు, తమ్మినవేరి మల్లేష్, ఉప్పులేటి వసంత్, రామటంకి రాయమల్లు. పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

- గుర్రం శంకర్ కు మద్దతుగా ముసిపట్ల విజయ్ ప్రచారం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 08: స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు అభ్యర్థిగా పోటీలో ఉన్న గుర్రం శంకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ( శివునిపల్లి ఇంచార్జి) ముసి పట్ల విజయ్ అన్నారు. గుర్రం శంకర్ తరపున ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ముసిపట్ల విజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపుతోనే స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. మహిళలకు రూ. 2,500, వృద్ధాప్య పింఛను పెంపు, తులం బంగారం వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు . యువత, మహిళలు, వృద్ధులు, విద్యావంతులు, పేదలు అన్ని వర్గాల వారిని కలుస్తూ ఓట్లు అడిగారు. కార్యక్రమంలో సృజన్, బాల్నే పరుశరాములు, లోకుంట్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 8 / అక్షరం న్యూస్ –

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ.లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యతను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఇతరుల బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో స్పష్టంగా వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్‌కు సంబంధించిన ప్రతి నమూనాను సక్రమంగా, పూర్తిగా నింపాలని, ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు, అవసరమైతే 12న రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా తప్పని సరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నారు

- **రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధివైపు అడుగులు వేస్తోంది.**
- **28వ వార్డు అభ్యర్థి ఓగ్గు రమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.**
- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల. ప్రణవ్**

కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 08/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒగ్గు రమేష్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి 28వ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని వార్డు అభివృద్ధి జరగాలంటే రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించి వార్డు అభివృద్ధికి అందరు సహకరించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. గతంలో 28వ వార్డులో పాలన కుంటుపడిందని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, గత ప్రభుత్వం ఏనాడు ప్రజల సంక్షేమాన్ని, కనీస అవసరాలను కూడా పట్టించుకున్న పాపాన పోకుండా ప్రజలను కనీస అవసరాలు తీర్చకుండా అనేక





ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన ఒగ్గు రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకొని మీ వార్డు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకై మీకు అండదండగా ఉంటాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీని బీజేపీకి

# అప్పగించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

- **కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 08( అక్షరం న్యూస్)

చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిధి గా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరు అయినారు. చొప్పదండి మున్సిపాలిటీని బీజేపికి అప్పగిస్తే కేంద్రం నిధులతో స్మార్ట్ చొప్పదండిగా మారుస్తానని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారం లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి అబివృద్ధి చేయలేదని , అలాగే 2 ఏళ్లుగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అబివృద్ధికి దూరంగా ఉందని, బిజెపినీ గెలిపిస్తే తొగురుమామిడి ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జిని తనే స్వయంగా తన నిధులతో నిర్మిస్తానని, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను, డ్రైనేజీలను పూర్తిచేస్తామని , మినీ ట్యాంక్ బండ్, ప్రభుత్వ స్థలంలో క్రిడల అభివృద్ధికి స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ సురభి నవీన్ రావు,మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, సీనియర్ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, తోట కోటేష్,బిజెపి పార్టీ అభ్యర్థులు పెంచికుల రమాదేవి , చేపూరి హేమ, చిల్ల అర్చన,వడ్లూరి సుధాకర్,పెద్దేలి గీతాంజలి, సార్ల కనకయ్య, గుండేటి అనుదీపిక, రాజన్నల రాజు, దుంప వెంకటేష్, గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి,అనుకారి సాయి కృష్ణ , బత్తిని కవిత, జిట్టా మంగ, సంగ లహరిక కార్యకర్తలు నరేష్, కుమార్, శ్రీనివాస్, శివ, కళ్యాణ్ ,రామకృష్ణ ,మల్లేష్, సమర్ ,మహేష్ వేణు, వివిధ వార్డులకి చెందిన బిజెపి పార్టీ ఇన్చార్జులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.





## 239వ వార్డు లో పోటీ చేస్తున్న కట్ల సంతోష్ కు జనసేన పార్టీ పూర్తి మద్దతు...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ, తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ తరపున 9వ వార్డు లో పోటీ చేస్తున్న కట్ల సంతోష్ కు జనసేన పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కట్లా. రామకృష్ణ ( ఆర్ కె ) మీడియాకు తెలియజేశారు. కట్ల సంతోష్ వ్యక్తిత్వతపరంగా, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలను పరిష్కరిస్తూ ఎంతోమందికి ఇప్పటివరకు సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు.. పదవి లేకుండానే ఇంత మందికి సహాయం చేస్తున్న కట్లా సంతోష్ కి పదవి అనే బలం ఇస్తే ప్రజలకు ఇంకా సేవ చేస్తాడని ఆశిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.



## జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ లో మెరిసిన గూడెం గ్రామ ముత్యం







ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్ ) ఈనెల 4 నుండి 8 వరకు ఢిల్లీలో అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించగా అండర్ 12 కిక్ బాక్సింగ్ కాంపిటీషన్లో జాతీయస్థాయిలో నిరసన గూడెం గ్రామ ఆణిముత్యం

స్థానిక వివరాల్లోకి వెళితే

ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన ఓజ్జామల్లేష్, విజయ యాదవ్ దంపతుల కుమారుడు సిద్ధార్థ యాదవ్ కిక్ బాక్సింగ్ లో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దూసుకు వెళ్లారు సిద్ధార్థ యాదవ్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గోదావరిఖనిలో ఏడవ తరగతి చదువుతున్నాడు ఈనెల 4 నుండి 8 వరకు ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు ఈ అండర్ 12 కిక్ బాక్సింగ్ కాంపిటీషన్లో వివిధ దేశాలతో పోటీపడి బ్రోన్జ్ మెడల్ స్వంతం చేసుకున్నారు తెలంగాణ అసోసియేషన్ తరుపున ఓకే ఒక్కడు హాజరై ఈ మెడల్ సాధించడం పట్ల గూడెం గ్రామ సర్పంచ్ చిట్ల రామ్ ముదిరాజ్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు శు భాకాంక్షలు తెలియజేశారు గతంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాలను సాధించారు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టిపిసి టౌన్ షిప్ లో బిజెపి అభ్యర్థి శోభా రెడ్డి ప్రచారం విస్తృతం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి టౌన్షిట్లోని 24 వ డివిజన్ బిజెపి అభ్యర్థి చల్లా శోభా రెడ్డి తన ప్రచారాన్ని వి విస్తృతం చేశారు. సోమవారం సాయంత్రం ప్రచారం ముగిస్తుండడంతో ఎన్ టి పి సి టౌన్షిప్ బి,సి,డి టైప్ క్వార్టర్ లో ప్రచారం నిర్వహించారు. బిజెపి బిఎంఎస్ నాయకులు కూడా తమ శక్తి వంచన లేకుండా తమ అభ్యర్థి గెలుపు కోసం




పనిచేస్తున్నారు. టౌన్ షిప్ లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కొలను కవిత రెడ్డి మాజీ కార్పొరేటర్ కాంగ్రెసు రెబల్ కొలిపాక సుజాత గట్టి పోటీగా పడుతున్నారు. టౌన్ షిప్ లో 2, 400 ఓట్లు ఉన్నప్పటికీ చాలామంది ఉద్యోగులు రిటైర్ కావడంతో స్థానికంగా ఓటర్లు చాలామంది లేకపోవడం, అధికారులు ఏ మేరకు ఓటు వేస్తారు అనే విషయంలో చర్చనీయాంశంగా ఉంది. టిఆర్ఎస్ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు కూడా ఇక్కడ పోటీ చేస్తున్నారు టౌన్షిప్ పోల్చిట్టిల పంపిణీ జరుగుతుంది.



## 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ముళ్ళపాటి విజయలక్ష్మి సీతారాములు ప్రచార జోరు..

- గెలుపు మనదే అంటూ ప్రజలు...



ఖమ్/మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 వైరా(అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ ఎన్నికలలో13వ వార్డులో అభ్యర్థిని ముళ్లపాటి విజయలక్ష్మి సీతారాములు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని




చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, స్థానికులు తమ సమస్యలను నేరుగా అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు, సన్న బియ్యం, సబ్సిడీ గ్యాస్,మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ వీటిని కూడా తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రాధాన్యత ఇస్తామని ముళ్లపాటి విజయలక్ష్మి తెలిపారు. గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారం మరింత వేగవంతం చేశారు.అదేవిధంగా ఆమె కోరుతూ .. కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ గా హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.



## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పొనగంటి శారద మల్లయ్య దంపతులకు బ్రహ్మరథం పడుతున్న 22వ వార్డు ప్రజలు

- మా శారద మల్లయ్య ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం అంటున్న వార్డు ప్రజలు.



కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 08/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పొనగంటి శారద మల్లయ్య ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వార్డు సభ్యులు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా శారద మల్లయ్య మాట్లాడుతూ వార్డులో ప్రజల నుండి వస్తున్న ఆదరణ అభిమానులు చూస్తుంటే ప్రజలు ఒక వ్యక్తిని అభిమానిస్తే ఈ విధంగా ఉంటుందని ఆశ్చర్య కలుగుతుందని అన్నారు. వార్డు ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఏనాడు వొమ్ము చేయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని మన వార్డులో ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని మీకు హామీ ఇస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా మీకు మీ కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు.



# పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోపిడీ చేసినందుకు బీఆర్ఎస్ కు ఓటు వేయాలా?

- పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఇల్లు, ఇంటి స్థలం ఇవ్వలేదు ..
- ప్రతి పైసా పోగు చేస్తాం.. పేదలకు పంచుతాం..
- పేదల ఆత్మగౌరవం కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం..
- అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు అడుగుతున్నారు.. వారికి ఎందుకు ఓటు వేయాలని పట్టణ ప్రజలంతా ప్రశ్నించండి, ఆలోచించండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోపిడీ చేసినందుకు వారికి ఓటు వేయాలా? మనందరినీ తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల్లో ముంచినందుకు వారికి ఓటు వేయాలా అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఇక చాలు వారి పరిపాలన ముగిసిపోయింది అన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక ఇల్లు కానీ ఒక ఇంటి స్థలం కానీ ఇవ్వలేదని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల క్రితం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలే పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించాయి తిరిగి ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని.. ఈ విషయాన్ని



పేదల ఇంటికి సంబంధించిన ఏ ఇటుక పెళ్ళని అడిగినా చెబుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్ర వనరులు, ఆస్తులు, వ్యవస్థలు, ప్రజల కోసం ఖర్చు పెడతామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి పోయింది అన్నారు. పేదలు బడుగుల బాధలు అర్థం చేసుకునే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వచ్చాకే పేదలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని జీవించేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఖర్చు చేస్తున్నావ్ రాష్ట్రంలో మొదటి దశలో నాలుగున్నర లక్షల నిర్మాణం జరుగుతుంది ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం వారు ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించేలా చేస్తామన్నారు.

టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలం పాలనలో పేదలు రేషన్ కార్డు కోసం తిరిగి తిరిగి అలిసిపోయారు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డులను మంజూరు చేశాము రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1.02



కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం తినలేక కోళ్ళ దానాకు ఉపయోగించేవారు కానీ నేడు కిలో 50 రూపాయల ఖరీదు చేసే సన్నబియ్యాన్ని మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. వృద్ధులు కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే ఆస్తులు పుస్తెలు తాకట్టు పెట్టుకునే పరిస్థితి ఇబ్బంది నుంచి పేదలను బయటపడేసేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ఎంతటి ఖర్చుకైనా ప్రజా ప్రభుత్వం వెనుకాడ బోధని తెలిపారు. మహిళలను మహాలక్ష్మి గా చూసుకునే సంప్రదాయం మనది వారిని



పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తామని ప్రకటించాం, మేం ప్రకటించగానే ఇది సాధ్యమా అని కొందరు ఎద్దేవా చేశారు మరి కొందరు హేళనగా నవ్వారు కానీ మేం ఇచ్చిన మాటను నెరవేర్చడమే కాదు అంతకుమించి మొదటి సంవత్సరంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి పైసా పోగేస్తాం పేదలకు పంచుతామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మహిళలు రాష్ట్రంలోని ఒక మూల నుంచి మరో మూలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించాం మహిళల పక్షాన ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. డబ్బులు మిగిలితే ఇంట్లో ఇల్లాలు పిల్లల అభివృద్ధి కోసం ఖర్చు పెడతారు అన్న ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం విద్యుత్ సంస్థలకు ప్రతినెల పేదల పక్షాన ప్రభుత్వమే చెల్లిస్తుంది అని తెలిపారు. పది సంవత్సరాలు గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు, పిల్లలు చదువుకునే ఉద్యోగాల్లో స్థిరపడతారని పేద తల్లిదండ్రులు కూలి నాలి చేసి డబ్బులు పంపితే మీరు పది సంవత్సరాలు పరీక్షలు నిర్వహించలేకపోయారు అని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం రాగానే గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడమే కాదు ప్రజల సమక్షంలో ఉద్యోగ పత్రాలు అందజేశామని, అదేవిధంగా గ్రూప్ టు త్రీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు రెండు సంవత్సరాల కాలంలో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వాన్ని తెలిపారు.

వైరా వాసిగా, డిప్యూటీ సీఎం గాలి

పట్టణ అభివృద్ధి బాధిత తీసుకుంటాలి

ఈ ఎన్నికలు వైరా పట్టణ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలు

వైరా పట్టణ ఎదుగుదలను ఎవరు అడ్డుకుంటారో చూస్తాం

వైరా పట్టణంలో జరిగిన ప్రతి అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఓ వరం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వైరా ప్రాంతవాసిగా డిప్యూటీ సీఎం గా తాను వైరా పట్టణ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని, వైరా పట్టణ అభివృద్ధిని ఎవరు అడ్డుకుంటారో చూస్తామని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థులు అందరినీ గెలిపించాలని డివిడి



సీఎం కోరారు. రోడ్లు డ్రైనేజీలు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకొని భవిష్యత్తు తరాలకు ఒక మోడల్ వైరా పట్టణాన్ని అందిద్దామని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికలు వైరా పట్టణ అభివృద్ధికి సంబంధించిన అభివృద్ధి చేసుకుందామా? లేదా? గత పది సంవత్సరాల మాదిరిగానే పట్టణాన్ని వదిలేద్దామా అనేది ఓటర్లు ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. వైరా పట్టణంలో జరిగిన ఏ అభివృద్ధి కార్యక్రమం శంకుస్థాపన, ప్రారంభం అన్ని కాంగ్రెస్ హయాంలో జరిగినవి 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు చేసిన కొత్త పని ఒకటి లేదన్నారు. శాంతి కాలనీ ఎస్సీ ఎస్టీ కాలనీ అన్ని కాంగ్రెస్ హయాంలో ఏర్పడినవే అన్నారు.

కరెంటు, ఆసుపత్రి, కాలేజీ, డిగ్రీ కళాశాల అన్ని కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయన్నారు. 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ వైరా పట్టణానికి ఓ వరం అన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, విద్యా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించారు అని తెలిపారు. ఐటిఐ ని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్గా మార్చం పాలిటెక్నిక్ కళాశాలలో మంజూరు చేశామని తెలిపారు. రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే షాపులను కూలగొట్టి ఐదు సంవత్సరాలు అయ్యింది మొండి గోడలతో వైరా పట్టణం కలతప్పింది అని స్థానికులు వివరిస్తే నిన్నటికి నిన్న ఇక్కడే ఫైల్ తెప్పించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సాంక్షన్ చేయించినట్టు వివరించారు.వైరాకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఫైల్ వడివడిగా ప్రాసెస్ జరుగుతుంది అని తెలిపారు. ఇక్కడి ప్రజలంతా వ్యవసాయంపై ఆధారపడిన వారే వైరా ప్రాజెక్టును అభివృద్ధి చేసుకోవాలని కుడి ఎడమ కాలువలకు లైనింగ్ చేశాం తిరిగి ప్రజా ప్రభుత్వం వచ్చాకే రెండవ దశ లైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది ఇందుకోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తామని తెలిపారు. గతంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ చెరువు ఒడ్డున ఉండేది కానీ దాని ప్రధాన రహదారి మీదకు తీసుకొచ్చి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును కట్టించిన ఘనత నాటి కాంగ్రెస్ సర్పంచ్ దుర్గాప్రసాద్ అని తెలిపారు. ఆధునిక వసతులతో స్మశాన వాటిక, ముస్లిం మైనార్టీ సోదరులకు బడ్జెట్ పెంచాం ఇదిగా నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూవ్వాళ్ళ దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్, సూతకని జైపాల్, కట్ల రంగారావు, శీలం నర్సిరెడ్డి, వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కాపా మురలీకృష్ణ, ఉండ్రు శ్యాంబాబు, పణితి సైదులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ముళ్ళపాటి విజయలక్ష్మి సీతారాములు ప్రచార జోరు...

- గెలుపు మనదే అంటూ ప్రజలు...



ఖమ్/మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 వైరా(అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ ఎన్నికలలో13వ వార్డులో అభ్యర్థిని ముళ్లపాటి విజయలక్ష్మి సీతారాములు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, స్థానికులు తమ సమస్యలను నేరుగా అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు, సన్న బియ్యం, సబ్సిడీ గ్యాస్,మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ వీటిని కూడా తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రాధాన్యత ఇస్తామని ముళ్లపాటి విజయలక్ష్మి తెలిపారు. గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారం మరింత వేగవంతం చేశారు.అదేవిధంగా



ఆమె కోరుతూ .. కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ గా హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.




# ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 8 /అక్షరం న్యూస్ –

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. ఆదివారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని ఎస్.ఎం. ఫంక్షన్ హాల్‌లో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ.లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యతను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఇతరుల బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో స్పష్టంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్‌కు సంబంధించిన ప్రతి నమూనాను పూర్తిగా, సక్రమంగా నింపాలని, పోలింగ్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు, అవసరమైతే 12న రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఇప్పటివరకు నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తదుపరి క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- **అభ్యర్థులను గెలిపించండి -- పట్టణాన్ని అభివృద్ధి చేస్తా**
- **హస్తం గుర్తుకే ఓటు -- అభివృద్ధి నా బాధ్యత**
- **ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్;

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతమైంది. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వార్డు వార్డునా సుడిగాలి పర్యటన చేపట్టి, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన 3వ వార్డు అభ్యర్థి మొలుగూరి కమల్, 5వ వార్డు గుజ్జుల కుమార్, 10వ వార్డు అక్కపల్లి సుజాత--క్రాంతి కుమార్, 11వ వార్డు పూదరి అనూష--మహేందర్, 19వ వార్డు నల్లాల పద్మ, 20వ వార్డు బండి రమ్యకృష్ణ, 22వ వార్డు ఉప్పు స్వరూప--రాజు, 25వ వార్డు బూత్కూరి జానవి, 26వ వార్డు సుధమల్ల అమ్రేష్, 30వ వార్డు సాజిదా భానులతో పాటు ఇతర కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ఇంటింటికీ తిరుగుతూ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, "కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఓటర్లు తీసుకుంటే, పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను నేను భుజాన వేసుకుంటాను" అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం, బస్సు డిపో, బైపాస్ రోడ్డు, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో పెద్దపల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ఎన్నికల సమయంలో వచ్చే విపక్షాల మాయమాటలను నమ్మవద్దని ప్రజలను హెచ్చరించారు. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ వికాసానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రచార వాతావరణాన్ని హోరెత్తించారు. దీంతో పట్టణమంతా కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో మార్మోగింది.











## 31వ వార్డులో దూసుకెళ్తున్న కాంగ్రెస్

- **ఇంటింటా ప్రచారంతో ఆకట్టుకుంటున్న మంథని నర్సింగ్**

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్;

పెద్దపల్లి పట్టణంలోని 31వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ వార్డులో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంథని నర్సింగ్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రత్యర్థులపై ఆధిపత్యం చాటుతున్నారు.

ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్ల సమస్యలను నేరుగా వింటూ, వారి నమ్మకాన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుంటూ, వార్డు అభివృద్ధిపై స్పష్టమైన దృక్పథంతో ముందుకెళ్తున్నారు.

ప్రచారంలో భాగంగా, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 31వ వార్డులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇస్తున్నారు.



మంథని నర్సింగ్ చేపడుతున్న ప్రచారానికి వార్డులో అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దీంతో 31వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టు మరింత బలపడుతోందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇంటింటా ప్రచారంతో ప్రజల మనసులు గెలుచుకుంటూ కాంగ్రెస్ గెలుపు దిశగా దూసుకెళ్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## 33వ డివిజన్లో బిజెపి అభ్యర్థి మిట్టపల్లి సతీష్ కుమార్ ఇంటింటా ప్రచారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ పరిధిలో ఉన్న 33 వ డివిజన్ లో బిజెపి అభ్యర్థి మిట్టపల్లి సతీష్ కుమార్ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు ఆదివారం ఆయన కార్యకర్తలు శ్రేయోభిలాషులతో ఇల్లు తిరిగి ప్రచారం చేశారు. డివిజన్లో అందరికీ అందుబాటులో ఉండి అన్ని రకాల అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు.

## రామగుండం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి నేడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 11న జరగనున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి కేంద్ర ప్రభుత్వం యొక్క శాఖ మంత్రి కిషన్ రెడ్డి హాజరవుతున్నారు. సోమవారం ఆయన ఎన్టిపిసి గోదావరిఖనిలో పలు బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. రోడ్ షో చేస్తూ కార్నర్ మీటింగ్ లో కూడా ఆయన ప్రసంగించనున్నారు సోమవారం సాయంత్రం ప్రచారం గడువు ముగిస్తుండడంతో బిజెపి శ్రేణులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఇతర రాష్ట్ర నాయకులను ఆహ్వానించారు. కేంద్ర మంత్రి రాక సందర్భంగా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

## సిరిసిల్ల పదవ వార్డులో దూసుకెళుతున్న "బ్యాట్" గుర్తు

- **ప్రచారంలో వెనకబడ్డ బిఆర్ఎస్**
- **పత్త లేని మిగతా కాంగ్రెస్ బిజెపి పార్టీలు**
- **ప్రచారంలో ముందంజలో ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి బోల్గం వైష్ణవి నాగరాజు గౌడ్**




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో ఎన్నికల జోరు ఊపందుకుంది. సిరిసిల్ల పట్టణ పరిధిలోని చిన్న బోనాల పదవ వార్డు లో ప్రధాన మూడు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు ఇండిపెండెంట్ గా మాజీ కౌన్సిలర్ బోల్గం వైష్ణవి నాగరాజు గౌడ్ బరిలో నిలిచారు. గత మున్సిపల్ ఎన్నికలలో సిరిసిల్ల పదవ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా బోల్గం నాగరాజుగౌడ్ కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు. ఈసారి బీసీ మహిళ రిజర్వేషన్ అయినందున బోల్గం నాగరాజు గౌడ్ భార్య వైష్ణవికి బిజెపి టికెట్ దక్కలేదు. దీనితో ఇండిపెండెంట్ గా "బ్యాట్" గుర్తుపై పోటీ చేస్తున్నారు. పదవ వార్డు లో బోల్గం నాగరాజు గౌడ్ చేసిన అభివృద్ధి పనులను చూసి చిన్న బోనాలు, భూపతి నగర్, ముష్టిపల్లి గ్రామ ప్రజలు బోల్గం వైష్ణవి నాగరాజు గౌడ్ కు బ్రహ్మరథం పడుతున్నారు. వైష్ణవికి మద్దతును చూసి బిఆర్ఎస్ కారు వెనకంజలో ఉన్నాదని మిగతా రెండు కాంగ్రెస్, బిజెపి పార్టీలు పత్తా లేకుండా పోయిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## యువత క్రీడల్లో రాణించి అందరికి ఆదర్శంగా నిలవాలి

- **ఎస్సై దూదిమెట్ల నరేష్**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 08: యువత క్రీడల్లో రాణించి అందరికి ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ అన్నారు. మండలంలోని వెల్దిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఆయన కబడ్డీ క్రీడాకారులకు క్రీడ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులతో పాటు యువత ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని, యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి సునీత, ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, వార్డు సభ్యులు జీడికంటి నాగరాజు, సింగపురం తిలక్, ద్యావర శ్రీనివాస్. ఎడ్ల అశోక్, శివశంకర్. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కివీస్ ఘనంగా.. ఆఫ్ఘాన్‌పై రికార్డు విజయం



చెన్నై: పొట్టి ప్రపంచకప్‌ను న్యూజిలాండ్ ఘనంగా ఆరంభించింది. ఆదివారం చెన్నైలో ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగిన గ్రూప్-డీ నాలుగో మ్యాచ్‌లో కివీస్.. ప్రత్యర్థిని 5 వికెట్ల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్ తమ ముందుంచిన 183 పరుగుల ఛేదనను బ్లాక్ క్యాప్స్ 17.5 ఓవర్లలోనే దంచేసింది. ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (42 బంతుల్లో 65, 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌కు తోడు గ్లెన్ ఫిలిప్స్ (25 బంతుల్లో 42, 7 ఫోర్లు, 1 సిక్స్), మార్క్ చాప్‌మన్ (17 బంతుల్లో 28, 2 ఫోర్లు, 1 సిక్స్), డారిల్ మిచెల్ (14 బంతుల్లో 25, 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. ఈ మెగా టోర్నీ చరిత్రలో కివీస్‌కు ఇదే అత్యుత్తమ ఛేదన (అంతకుముందు ఇంగ్లండ్‌పై 167) కావడం విశేషం. ఛేదనలో 14 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయిన కివీస్.. తర్వాత సీఫర్ట్, ఫిలిప్స్ బాదుడుతో పుంజుకుంది.
ఈ ఇద్దరూ 46 బంతుల్లోనే 74 రన్స్ జోడించారు. తర్వాత ఫిలిప్స్ నిష్క్రమించినా.. సీఫర్ట్, చాప్‌మన్ నాలుగో వికెట్‌కు విలువైన 36 రన్స్ జోడించారు. అర్ధ శతకం తర్వాత సీఫర్ట్‌ను నబీ ఔట్ చేసినా మిచెల్, కెప్టెన్ శాంట్నర్ (17నా) లాంఛనాన్ని పూర్తిచేశారు.
మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్.. ఆరంభంలో తడబడినా గుల్బాదిన్ నయీబ్ (35 బంతుల్లో 63, 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) ధనాధన్ ఆటతో మెరుగైన స్కోరు చేసింది. సెదికుల్లా (29), గుర్బాజ్ (27) అతడికి అండగా నిలిచారు. టీ20ల్లో ప్రత్యర్థి ఎదుట 180 టార్గెట్‌ను ఉంచి ఓడటం 26 మ్యాచ్‌ల్లో ఆఫ్ఘానిస్థాన్‌కు ఇదే ప్రథమం.

## లంక బోణీ



కొలంబో: ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో సహ ఆతిథ్యదేశంగా ఉన్న శ్రీలంక ఈ టోర్నీని విజయంతో ఆరంభించింది. సొంత మైదానం (కొలంబో)లో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో ఆ జట్టు.. ఐర్లాండ్‌పై 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించలేక చతికిలపడ్డ ఆ జట్టు.. బంతితో మాత్రం ప్రత్యర్థిని కట్టడిచేసింది. టాస్ ఓడి మొదలు బ్యాటింగ్ చేసిన లంకేయులు.. 20 ఓవర్లకు 163/6కు మాత్రమే పరిమితమయ్యారు.
కుశాల్ మెండిస్ (43 బంతుల్లో 56, 5 ఫోర్లు) నిలకడకు తోడు ఆఖర్లో కమిందు మెండిస్ (19 బంతుల్లో 44, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ మెరుపులతో ఆ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో డాక్‌రెల్ (2/17), మెక్‌కార్తి (2/40) తలా రెండు వికెట్లు తీశారు. ఛేదనలో ఐర్లాండ్ 19.5 ఓవర్లలో 143 రన్స్ వద్దే ఆగిపోయింది. హ్యారీ టెక్టర్ (40) టాప్ స్కోరర్. లంక స్పిన్నర్లు తీక్షణ (3/23), హసరంగ (3/25) తలా మూడు వికెట్లతో ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.



## లాక్రోస్‌లో భారత్ డబుల్ ధమాకా

**అనుదీప్ రెడ్డి సారథ్యంలో మెన్స్ టీమ్‌కు పసిడి**

రియాద్: వచ్చే ఒలింపిక్స్‌లో ఆడించనున్న క్రీడల్లో ఒకటైన లాక్రోస్‌లో భారత్ అదరగొట్టింది. సౌదీ అరేబియాలోని రియాద్ ఆతిథ్యమిచ్చిన ఆసియా లాక్రోస్ చాంపియన్‌షిప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాయి. ఉత్తరఅమెరికాలో ప్రాచుర్యం పొంది ఇప్పుడిప్పుడే ఆసియాలో ఉనికిని చాటుకుంటున్న ఈ క్రీడ హాకీ ఆటను పోలి ఉంటుంది. భారత పురుషుల జట్టుకు తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన అనుదీప్ రెడ్డి సారథిగా వ్యవహరిస్తున్నాడు. భారత్, పాకిస్థాన్, సౌదీ అరేబియా, ఇరాక్ పాల్గొన్న ఈ టోర్నీ ఫైనల్‌లో భారత్.. 9-2 స్కోరుతో ఇరాక్‌ను ఓడించి టైటిల్ గెలిచింది. టోర్నీ ఆసాంతం జట్టును విజయవంతంగా నడిపించిన అనుదీప్.. అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటి రాష్ట్ర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించాడు. ఇదే టోర్నీలో భారత మహిళల జట్టు.. 22-5తో పాకిస్థాన్‌పై గెలిచి స్వర్ణం నెగ్గడం గమనార్హం.

## ఇంగ్లండ్ కష్టంగా.. 4 పరుగుల తేడాతో గెలుపు..

**పోరాడి ఓడిన నేపాల్**




ముంబై: టీ20 ప్రపంచకప్‌లో సంచనాలు సృష్టించేందుకు వచ్చిన చిన్న జట్లు ఆ దిశగా అగ్రస్థాయి జట్లకు ఊహించని షాకులిస్తున్నాయి. మొదటి రోజే నెదర్లాండ్స్, యూఎస్ఏ జట్ల పోరాటపటిమతో స్ఫూర్తి పొందిన నేపాల్.. రెండుసార్లు చాంపియన్ ఇంగ్లండ్‌ను వణికించింది. ఇరుజట్ల మధ్య ముంబైలోని వాంఖడే వేదికగా ఆఖరి బంతి వరకూ హోరాహోరీగా సాగిన గ్రూప్-సీ మ్యాచ్‌లో ఇంగ్లిష్ జట్టు చావు తప్పి కన్ను లొట్టపోయిన చందంగా 4 పరుగుల స్వల్ప తేడాతో నేపాల్‌పై గెలిచింది. బ్రూక్ సేన నిర్దేశించిన 185 పరుగుల ఛేదనలో ఆ జట్టు.. నిర్ణీత ఓవర్లలో 180/6 వద్దే ఆగిపోయి తృటిలో సంచలనాన్ని నమోదుచేసే సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది. దీపేంద్ర సింగ్ (44), కెప్టెన్ రోహిత్ (39), లోకేశ్ (39నా) పోరాడారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. జాకబ్ బెతెల్ (55), కెప్టెన్ హ్యారీ బ్రూక్ (52), విల్ జాక్స్ (39నా) రాణించడంతో 20 ఓవర్లలో 184/7 స్కోరు చేసింది. బ్యాట్‌తో పాటు బంతితోనూ ఒక వికెట్ తీసిన జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. మ్యాచ్‌ను చూసేందుకు నేపాలీలు భారీ స్థాయిలో వాంఖడేకు రావడం విశేషం.

### విజయానికి చేరువగా వచ్చినా..

పటిష్టమైన బౌలింగ్‌ను ఎదుర్కునే క్రమంలో 42 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయినా నేపాల్ పోరాడింది. దీపేంద్ర సింగ్, రోహిత్ మూడో వికెట్‌కు 54 బంతుల్లోనే 82 రన్స్ జోడించి ఆ జట్టును పోటీలోకి తెచ్చారు. కానీ రెండు ఓవర్ల వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్ చేరడంతో నేపాలీలు ఒకింత నిరాశే ఎదురైంది. అయితే ఆరో స్థానంలో క్రీజులోకి వచ్చిన లోకేశ్ వీరోచితంగా పోరాడాడు. 17 ఓవర్లలో 139/4గా ఉన్న ఆ జట్టు.. విజయానికి అత్యంత చేరువగా వచ్చిందంటే అది అతడి పోరాటమే.
ఆర్చర్ 18వ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు కొట్టిన అతడు.. వుడ్ తర్వాతి ఓవర్లోనూ రెండు బౌండరీలు బాది బ్రూక్ సేనకు చెమటలు పట్టించాడు. అతడి బాదుడుతో నేపాల్ విజయ సమీకరణం 6 బంతుల్లో 10 రన్స్‌గా మారింది. అయితే చివరి ఓవర్ వేసిన సామ్ కరణ్.. యార్కర్లతో కట్టడిచేసి 5 రన్స్ మాత్రమే ఇచ్చి ఇంగ్లండ్ పరువు కాపాడాడు. లేకుంటే ఇంగ్లండ్‌కు మరో 2009 ఉదంతం (నెదర్లాండ్స్‌పై ఓటమి) తప్పకపోయేది!

## 'సూర్య జోక్ చేస్తుండనుకున్నా'.. నా వరల్డ్‌కప్ కల నిజమైందిలా..!



ఒకరి గాయం.. మరొకరికి వరం అనే మాట ఆటల్లో నూరుపాళ్లు నిజమే. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్‌లో ఆడుతున్న మహమ్మద్ సిరాజ్ విషయంలో అదే జరిగిందని చెప్పొచ్చు. మొన్నటి వరకూ విహారయాత్ర ప్రణాళికలు వేసుకున్న మియా భాయ్ అనుకోకుండా స్క్వాడ్‌లోకి వచ్చాడు. హర్షిత్ రానా స్థానంలో చోటు దక్కించుకున్న అతడు.. బుమ్రా గాయపడడంతో తుది జట్టులో ఉండి.. పవర్ ప్లేలో రెండు వికెట్లతో యూఎస్ఏను ఓడించడంలో కీలకమయ్యాడు. తనకు వరల్డ్‌కప్ ఆడే అవకాశం రావడంపై సిరాజ్ రియాక్షన్ ఏంటంటే.. రెండేళ్లుగా టీ20 జట్టులోకి రాని సిరాజ్ ఏకంగా ప్రపంచకప్‌లో ఎంట్రీ ఇచ్చాడు. పేస్ ఆల్‌రౌండర్ హర్షిత్ రానా మోకాలి గాయంతో టోర్నీకి దూరమవ్వడంతో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సీనియరైన సిరాజ్‌కు ఫోన్ చేసి వచ్చేయాలని చెప్పాడు. ఇదే విషయాన్ని వాంఖడేలో ఆరంభ పోరు తర్వాత మీడియాతో పంచుకున్నాడు హైదరాబాదీ స్పీడ్‌స్టర్.

## దక్షిణేశ్వర్ అదుర్స్

**డేవిస్ కప్‌లో నెదర్లాండ్స్‌పై 3-2తో విజయం**

**క్వాలిఫయర్స్ రౌండ్-2కు భారత్**



బెంగళూరు: డేవిస్ కప్ క్వాలిఫయర్స్ పోరులో భారత్ 3-2 ఆధిక్యంతో నెదర్లాండ్స్‌పై విజయం సాధించింది. తొలిరోజు సింగిల్స్‌లో సత్తా చాటిన యువ ఆటగాడు దక్షిణేశ్వర్ సురేష్.. రెండోరోజు కూడా భారత్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. శనివారం తొలి సింగిల్స్‌లో సుమిత్ ఓడగా, రెండో సింగిల్స్‌లో దక్షిణేశ్వర్ గెలవడంతో స్కోరు 1-1తో సమమైన సంగతి తెలిసిందే. దీంతో రెండోరోజైన ఆదివారం తొలుత డబుల్స్‌లో యుకీ/దక్షిణేశ్వర్ జోడీ 7-6(0), 3-6, 7-6 (1)తో డచ్ జంట సాండర్/డేవిడ్‌పై నెగ్గడంతో భారత్ 2-1తో ఆధిక్యంలోకెళ్లింది. కానీ, రివర్స్ సింగిల్స్‌లో సుమిత్‌ను 5-7, 6-1, 6-4తో జెస్పర్ డి జాంగ్ ఓడించడంతో 2-2తో స్కోరు సమమైంది. దీంతో నిర్ణాయక రివర్స్ సింగిల్స్ రెండో మ్యాచ్‌లో ఒత్తిడిలో బరిలోకి దిగిన దక్షిణేశ్వర్ 6-4, 7-6 (4)తో గుయ్ డెన్ ఓడెన్‌ను చిత్తుచేశాడు. ఫలితంగా నెదర్లాండ్స్‌పై 3-2 ఆధిక్యం అందుకున్న భారత్.. డేవిస్ కప్ క్వాలిఫయర్స్-2కు అర్హత సాధించింది. ఈ పోరులో దక్షిణేశ్వర్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గడం విశేషం.

## వినోదాన్ని పంచే హారర్ థ్రిల్లర్



శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన తారాగణంగా రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'అమరావతికి ఆహ్వానం'. జీవీకే ఈ చిత్రానికి దర్శకుడు. కె.ఎస్.శంకర్‌రావు, ఆర్.వెంకటేశ్వరరావు నిర్మాతలు. ఈ నెల 13న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. నటుడు, నిర్మాత మురళీమోహన్, హీరో అశ్విన్‌బాబు ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రెండున్నర గంటలపాటు వినోదాన్ని పంచే హారర్ థ్రిల్లర్ ఇదని, అందరూ ప్రాణం పెట్టి పని చేశారని దర్శకుడు జీవీకే తెలిపారు. ఈ సినిమా తప్పక విజయం సాధిస్తుందంటూ నిర్మాత ఆర్.వెంకటేశ్వరరావు నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా హీరో శివ కంఠంనేని, హీరోయిన్లు ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, నటులు రఘుబాబు, జెమినీ సురేశ్, సంగీత దర్శకుడు పద్మనాభ్ భరద్వాజ్, డీవోపీ జె.ప్రభాకర్‌రెడ్డి కూడా మాట్లాడారు.

# స్వయంభు ఓ సాంకేతిక అద్భుతం



'కార్తికేయ 2'తో పానిండియా స్థాయి విజయాన్ని అందుకున్న నిఖిల్ కథానాయకుడిగా రూపొందుతున్న హిస్టారికల్ ఎపిక్ 'స్వయంభు'. ఇది నిఖిల్ నటిస్తున్న 20వ సినిమా కావడం విశేషం. సంయుక్త మీనన్, నభా నటేష్ కథానాయికలు. భరత్‌కృష్ణమాచారి దర్శకుడు. భువన్, శ్రీకర్ నిర్మాతలు. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా టీజర్‌ని ఈ నెల 11న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన టీజర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నిఖిల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. 'ఈ సినిమా ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన వస్తున్నది. నిఖిల్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమా ఇది. ఈ పాత్ర కోసం పలు యుద్ధవిద్యాల్లో నిఖిల్ శిక్షణ తీసుకున్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారయ్యారు. సాంకేతికంగా ఈ సినిమా ఓ అద్భుతాన్ని ఆవిష్కరిస్తుంది' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: విజయ్ కామిశెట్టి, కెమెరా: కె.కె.సెంథిల్‌కుమార్, సంగీతం: రవి బస్రూర్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాణం: పిక్సెల్ స్టూడియోస్.



# యాక్షన్ మోడ్‌లో ఎన్టీఆర్

ప్రశాంత్ నీల్ సినిమా కోసం తారక్ బాగా స్లిమ్ అయ్యారు. ఆ మధ్య ఓ యాడ్ ఫిల్మ్‌లో చిక్కిన ఎన్టీఆర్‌ని చూసి అభిమానులు కాస్త ఇబ్బందిగా ఫీలయ్యారు. అయితే.. ఆ పాత్ర కోసం తారక్ అలా మేకోవర్ కావాల్సివచ్చిందని చిత్రబృందం చెబుతున్నది. ఈ సినిమా తాజా షెడ్యూల్ జోర్డాన్‌లో మొదలైంది. ఈ నేపథ్యంలోనే ఎయిర్‌పోర్ట్‌లో హడావిడిగా వెళుతున్న తారక్ ఫొటోలు కొన్ని సోషల్ మీడియాలో తాజాగా వైరల్ అయ్యాయి. ఆ ఫొటోల్లో గడ్డం పెంచి, మంచి షార్ప్ ఫిజిక్‌తో, మునుపటి మీద స్టైలిష్‌గా, అందంగా కనిపిస్తున్న తమ అభిమాన హీరోను చూసి ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. ఇదిలావుంటే.. ఆదివారం నుంచి జోర్డాన్‌లో కొత్త షెడ్యూల్ మొదలైంది.


ఈ ఇంటర్నేషనల్ షెడ్యూల్‌లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌ని తెరకెక్కిస్తారు. ఈ ఎపిసోడ్స్ కథలో కీలకంగా ఉంటాయని తెలుస్తున్నది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే దీన్ని అత్యుత్తమ చిత్రంగా నిలిపేందుకు ప్రశాంత్‌నీల్ అహరహం శ్రమిస్తున్నారని తెలిసింది. మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్న విషయం విదితమే.

# చిన్న సినిమా పెద్దవిజయం



అమర్దీప్ చౌదరి, శైలి జంటగా నటించిన కామెడీ లవ్‌స్టోరీ 'సుమతీ శతకం'. ఎం.ఎం.నాయుడు దర్శకుడు. సాయిసుధాకర్ కొమ్మాలపాటి నిర్మాత. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సందర్భంగా ఈ సినిమా సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఈ సినిమాకోసం నాతో ప్రయాణం చేసిన టీమ్ మొత్తానికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను. హీరో అమర్దీప్ ఈ సినిమాకోసం చాలా కష్టపడ్డాడు. హీరోయిన్ శైలి కూడా తెలుగు నేర్చుకొని మరీ నటించింది. వీరందరి సహకారమే ఈ సినిమా విజయానికి కారణం' అని అన్నారు. చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయాన్ని అందుకున్న ఇలాంటి చిత్రానికి నిర్మాతనైనందుకు గర్విస్తున్నానని, కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా ఇదని, కొత్తవారికి అవకాశం ఇచ్చేందుకు తమ సంస్థ ఎప్పుడూ ముందే ఉంటుందని నిర్మాత సాయిసుధాకర్ తెలిపారు. హీరోహీరోయిన్లు అమర్దీప్, శైలీలతోపాటు చిత్రబృందం అంతా మాట్లాడారు.

# సందేశాత్మకంగా దీక్ష




కిరణ్, అక్సఖాన్, అలేఖ్యరెడ్డి ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న సందేశాత్మక యాక్షన్ చిత్రం 'దీక్ష'. డా.ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి రెండోవారంలో థియేట్రికల్ రిలీజ్ రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ ' అన్ని వార్గాలకూ నచ్చే సినిమా ఇది. పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం తథ్యం అనే సందేశంతో ఈ సినిమా రూపొందింది.ప్రేమ, యాక్షన్, ఎమోషన్.. ఇలా అన్ని అంశాలూ ఈ సినిమాలో ఉంటాయి. ఇందులోని పాటలకు ప్రేక్షకుల్లో మంచి స్పందన వస్తున్నది. పనిచేసిన అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా ఇది.' అని నమ్మకం వెలిబుచ్చారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల హీరోహీరోయిన్లు కిరణ్, అక్సఖాన్, అలేఖ్యరెడ్డి ఆనందం వెలిబుచ్చారు. ఇంకా నటి తులసి, చిత్ర సమర్పకుడు డి.ఎస్.రెడ్డి కూడా మాట్లాడారు.

# ఎంతిస్తా అంటున్నరు కట్నం..

## ఇంట్రెస్టింగ్‌గా 'Whats Up నరేష్' ఫస్ట్ గ్లింప్స్

ప్రియదర్శి టైటిల్ రోల్‌లో నటించిన మల్లేశంతో సిల్వర్ స్క్రీన్‌పై యాక్టర్‌గా మెరిశాడు అన్వేష్ మైఖేల్. ఆ తర్వాత ఆహాలో కొత్తపోరడు సిరిస్‌తో డైరెక్టర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ యాక్టర్ కమ్ డైరెక్టర్ తాజాగా 'ఔష్ఘ్రం ఖజూ నరేష్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. బలగం ఫేం కావ్య కళ్యాణ్ రామ్ హీరోయిన్‌గా నటిస్తోంది. సీవీ విశాల్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. మల్లికార్జున్ అంకుల్ ఫోన్ చేసిండు.. అమ్మాయివాళ్లు ఎండాకాలం వచ్చేదాకా ఆగి లగ్గాలెట్టుకుందామంటుర్రట.. అని తండ్రి అంటే ఎంతిస్తా అంటున్నరు కట్నమని కొడుకు అడుగుతున్నాడు. కూర్చొని మాట్లాడుకుంటే 80 లక్షల దాకా ఇచ్చుకుంటరట అని అమ్మ అంటుంటే 8 కోట్లు ఇస్తరా.. 8 కోట్లు ఇస్తే చేసుకుంటా ఎండాకాలం దాకా ఎన్ని కాలాలైనా ఆగుతా అంటున్నడు కొడుకు. చాలా ఇంట్రెస్టింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.సీవీవీ సినిమా బ్యానర్‌పై భాగ్యలక్ష్మి చింత నిర్మిస్తున్న ఈ చిత్రానికి స్మరణ్ సాయి మ్యూజిక్ అందిస్తున్నాడు. మేకర్స్ వాలైంటెన్స్ డే సందర్భంగా సెకండ్ గ్లింప్స్ కూడా రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు.



# రాజమండ్రిలో క్లైమాక్స్ షూట్



మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ చిత్రాలతో టాలీవుడ్‌లోనూ హ్యాట్రిక్ విజయాలను అందుకున్న మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న మరో తెలుగు సినిమా 'ఆకాశంలో ఒక తార'. సాత్విక వీరవల్లి ఈ సినిమా ద్వారా కథానాయికగా పరిచయం అవుతున్నది. పవన్ సాదినేని దర్శకుడు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ తదిదశకు చేరుకున్న ఈ సినిమా ఈ వేసవిలోనే పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానున్నది.సోమవారం(నేడు) ఈ సినిమాక్లైమాక్స్ షూటింగ్ రాజమండ్రిలో స్టార్టయింది. హీరోహీరోయిన్‌పై క్లైమాక్స్‌ని షూట్ చేస్తారు. అద్భుతమైన స్క్రిప్ట్‌తో పవన్ సాదినేని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని పంచే సినిమా అవుతుందని మేకర్స్ చెబుతున్నారు. శ్రుతిహాసన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సుజిత్ సారంగ్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.




# తెలుగు నేర్చుకోవడం చాలా కష్టం

'సవాళ్లను స్వీకరించడమంటే నాకిష్టం. కష్టతరమైనది సాధించినప్పుడు కలిగే ఆనందానికి విలువ కట్టలేం' అంటున్నారు బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా. ప్రస్తుతం ఆమె మహేశ్‌బాబుకు జోడీగా రాజమౌళి 'వారణాసి' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రబృందం ఓ నేషనల్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'తెలుగుభాషతో మీ ప్రయాణం ఎలా ఉంది?' అని ప్రియాంకను ఆ ఇంటర్వ్యూలో వ్యాఖ్యాత అడగ్గా.. 'నాకు తెలుగు అస్సలు రాదు. నిజానికి తెలుగు భాష నేర్చుకోవడం చాలా కష్టం. మామూలుగా మాట్లాడటం ఒకెత్తయితే.. కెమెరా ముందు డైలాగ్ చెప్పడం మరో ఎత్తు. అందుకే ఈ విషయంలో రాజమౌళి హెల్ప్ తీసుకుంటున్నా. ఆయన నాకు డైలాగ్ అర్థం చెబుతారు. పాత్ర ఇన్‌టెన్షన్‌ని వివరిస్తారు. దాన్ని బట్టి ఓ పదినిమిషాలు దానిపై వర్క్ చేసి, అప్పుడు నా స్టైల్‌లో నేను డైలాగ్ చెప్తున్నా. నిజానికి అది అంత ఈజీ కాదు. అందరి సహకారం వల్లే అది సాధ్యమవుతోంది.' అంటూ సమాధానమిచ్చింది ప్రియాంక.

# సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తున్నారు

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున భారీ విజయాల్లో 'సోగ్గాడే చిన్నినాయన' ఒకటి. పదేళ్ల క్రితం సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమా నాగ్ కెరీర్‌లోనే భారీ వసూళ్లను రాబట్టింది. సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఈ సినిమాకు సీక్వెల్‌గా 'బంగార్రాజు' విడుదలైంది. ఇందులో నాగార్జునతోపాటు ఆయన తనయుడు నాగచైతన్య కూడా భాగం కావడంతో అక్కినేని అభిమానులు ఈ సినిమాను బాగా ఎంజాయ్ చేశారు. ఇప్పుడు ఈ ఉపోద్ఘాతం దేనికంటే.. త్వరలో ఈ ఫ్రాంచైజీ నుంచి మరో సినిమా రానున్నది. ఈ విషయాన్ని ప్రతిష్టాత్మక అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ తమ ఎక్స్ ఖాతా ద్వారా పేర్కొన్నది. 'వాసివాడి తస్సాదియ్యా.. వచ్చే సంక్రాంతికి, జనవరి 15న సోగ్గాళ్లు వస్తే.. పండుగ ఇంకా కలర్‌ఫుల్‌గా ఉంటాది కదా.. డేట్ మార్క్ చేసుకోండి..' అంటూ వచ్చే సంక్రాంతి బరిలో సందడి చేయబోతున్నట్టు ఈ పోస్ట్ ద్వారా ఖరారు చేశారు. ఇది నిజంగా అక్కినేని అభిమానులకు ఓ సర్‌ప్రైజ్. ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉన్న ఈ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త సినిమా ఎలాంటి అనుభూతినిస్తుందో చూడాలి.



# సీఎం కప్ టోర్నమెంట్లో బొమ్మనపల్లి పాఠశాలకు ఖో ఖోలో ప్రథమ బహుమతి



కరీంనగర్/ చిగురుమామిడి ఫిబ్రవరి 08(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సీఎం కప్ పోటీల్లో ఖోఖో విభాగంలో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు ఆదివారం తెలిపారు. హుస్నాబాద్ లో నిర్వ హించిన నియోజకవర్గస్థాయి పోటీల్లో భీమదేవరపల్లి జట్టు పై గెలుపొందారని వారు తెలిపారు.ప్రధానోపాధ్యాలు లక్ష్మణ్ రావు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి జ్యోతి, రేకొండ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రజిత, విద్యార్థినులు సాక్షిత, భవ్యశ్రీ, మాళవిక, రిషిత, వెన్నేల, అక్షర, శ్రీహర్షిత, విజయ, సాత్విక పీడీలు జ్యోతి, రజిత లను అభినందించారు.

# తప్పిన పెను ప్రమాదం



కరీంనగర్/ చిగురుమామిడి ఫిబ్రవరి 08(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం సీతారాంపూర్ స్టేజి వద్ద లారీలో అధిక లోడుతో వెళ్తున్న గ్రానైట్ బండ హుస్నాబాద్ కరీంనగర్ ప్రధాన రహదారిపై పడింది. ఎప్పుడు రద్దీగా ఉండే ఆ దారి లో,ఆ సమయంల లో ఎలాంటి వాహనాలు ఆ దారిలో రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రానైట్ బండ రోడ్డుపై పడడం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ఇప్పటికైనా రవాణాశాఖ అధికారులు అధికలోడుతో వెళ్లే వాహనాలపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609